మత కలహాలు: నెహ్రూ ప్రకటన
1 వ పేజి

ఆంధ్రపత్రిక.

ఉ. విశాఖ సభలో డాక్టర్ పట్టాబి ఉద్బోధ
3-వ పేజ

316543

The Andhra Patrika, Madras. } Regd No 1118 Vol 33 FRIDAY 15th November 1946 No, 191 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

"ఈసంక్షోభాన్ని అరికట్టి శాంతిని నెలకొల్పుటలో అందరూ ప్రభుత్వంతో సహకరిస్తారని ఆశిస్తున్నా"

దేశంలో చెలరేగుతూ ఉన్న మతకలహాలపై నెహ్రూ ప్రకటన

"బీహార్ సంక్షోభానికి కారణం అంతకుపూర్వం జరిగిన బెంగాల్ అల్లరులే"

న్యూఢిల్లీ, నవంబరు 14 : వర్తమాన సమస్యలను గురించి పండిత జవాహర్‌లాల్ నెహ్రూ ఈ విధముగా ప్రకటన చేసినారు.

"వారమరోజులలో బీహారు రాష్ట్రములో సంక్షోభము అణగిపోయింది. రాష్ట్రము అదుపు ఆజ్ఞలలోకి వచ్చింది. ఇప్పుడు ఆ రాష్ట్రము ప్రశాంతముగా ఉంది. గ్రామస్థులు తమతమ గ్రామాలకు వెళ్లిపోవలెననుకోడమే మామూలు స్థితికి వచ్చింది అని అనుకోడానికి ప్రబలసాక్ష్యము. ఈ జనులను అందరినీ యథాస్థితిలో ఉండేట్లు చేయడమే ఇప్పుడు పెద్దసమస్య. బీహారు ప్రభుత్వమువారు ఈ జవాబుదారీని అంతా అనగా వారికి నివాసములు ఏర్పాటు చేయడము, వారికి ఆహారము ఇచ్చి సాయముచేయడము, వైద్యసహాయము మొదలయిన సౌకర్యాలు కలగచేయడము ఇంకా అవసరమయిన సాయము చేయడానికిన్నీ పూనుకొన్నారు.

తూర్పు బెంగాలులో లేవతీసుకొని పోయిన స్త్రీలనూ బలాత్కరించి తమ మతములో కలుపుకొన్న స్త్రీలనూ తిరిగి వారివారి ఇండ్లకు చేర్చడము పెద్ద సమస్య అయిపోయింది. ఇది నిజముగా పెద్దసమస్య. ఇది యావద్భారత దేశానికి సంబంధించింది. ఇందుకు అవసరమయిన పద్ధతులను అన్నిటినీ వెంటనే అవలంబించవలెను. ఈ విధముగా చేసినప్పుడే తూర్పు బెంగాలులో ఉద్ధరణ కార్యక్రమము ఆరంభము అయింది అని అనుకోవలసి ఉంటుంది.

ఢిల్లీ ప్రాంతాలలో నడుస్తూ ఉన్నది అందరికిన్నీ తెలుసును. ఈ దురంతాలు భారతదేశము ఎక్కడా సంభవించకుండా చూడవలసిన తరుణము ఆసన్నము అయింది రాజకీయులలో ఎవరి అభిప్రాయాలు ఏవి అయినప్పటికిన్నీ ఈ విషయములో అందరూ ఏకీభవిస్తారని నేను నమ్ముతున్నాను. అత్యంతమూ అవసరము అయిన ఈ విషయములో అందరూ సహకారం చేస్తారని నమ్ముకున్నాను.

నెహ్రూప్రకటన పూర్తిపాఠం

మదన్ ధారీసింగ్ గారును అబ్దుల్ రహమాను సిద్దికీగారు న్యూఢిల్లీ అసెంబ్లిలో ఇటీవల చెలరేగిన మత కలహాలు గురించి నేడు కొన్నివ్యవధి ప్రశ్నలను వేసిరి, వాటికి నెహ్రూగారు సమాధానమొసంగుచు యిలా చెప్పారు: ఇటువంటి అగ్యవధి ప్రశ్నలకు జవాబు చెప్పుటకు నేను కొంత సంకోచిస్తూనే అంగీకరించాను. ఈ సాంఘిక కలహాములగూర్చి సంపూర్ణమైన దర్యాప్తులు జరిగినప్పే తప్ప యీ ప్రశ్నలకు సంగ్రహంగా జవాబు చెప్పుటకు సాధ్యముకాదు. అయినప్పటికీ యీ ప్రశ్నలను అడుగనిచ్చితిని ఇటువంటి చాలా ముఖ్యమైన వ్యవహార విషయములగూర్చి అడిగి తెలిసికొనుటకు యీసభలోని సభ్యులకు హక్కు కలదు ఈవిషయమై గవర్నమెంటు వారు ఏమి చేయుచున్నారో తెలిసికొనుటకు కూడా యీ సభవారికి హక్కు కలదు. ఈ సంక్షోభములు దేశమంతటను జనానికి ఆవేశమును పుట్టించినవి. ప్రజలకు ఆందోళన కలుగజేసినవి. ప్రజాద్వేషములను రగల్కొల్పకుండా యీ వ్యవహారములను చప్పింప వీలులేదు. ఈ విద్వేషములను త్రెచ్చుకొట్టెడిరీతిగా యీ విషయమై మాట్లాడుటగాని యీ సభలో క్రొత్తవివాదమును పుడికొల్పుతూ మాట్లాడుటగాని నా సంకల్పముకాదు.

వార్తాపత్రికలలో సంక్షోభాలు ఖూనీలు గృహదహనాలు మొదలయిన దారుణ వార్తలు తప్పులు తిప్పులుగా కనబడుతవి. యథార్థాలను ఎవరున్నూ మరుగుపరచడానికి ఇష్టపడరు. అందులో ప్రభుత్వమువారు యథార్థాన్ని మరుగుపరచడానికి అసలే ఇష్టపడరు. ఈ సభవారికి యథార్థములు తెలిస్తే యుక్తాయుక్తాలు నిర్ణయించి మార్గాంతరాలు నిర్ణయించ గలుగుతారు. యథార్థాలు మహా దౌర్భాగ్యము అయినవి.

అని మహా భయంకరములు. అట్లా ఉన్నప్పటికిన్నీ పత్రికలలో కనిపించే వర్తమానాలు సత్యదూరములుగా ఉన్నవి. పత్రికలు ఆయావార్తలను ప్రకటిస్తున్న రీతిని బట్టి ప్రజల్లోలోపల కలిగించేవిగా ఉంటూఉన్నవి. ఈ విషమావస్థలో ఈ ప్రశ్నయావస్థలో మనము అందరమున్నూ అత్యంత జాగరూకతతో పరిశీలించవలెననే విషయము ఈ సభవారు అందరూ అంగీకరిస్తారని నేను నమ్ముతున్నాను. ఇప్పటికే స్థితిగతులు విషమించినవి. ఈ సమయములో ప్రజలను ఏమాత్రము రెచ్చగొట్టేమాటలన్నూ మాట్లాడకూడదు. ప్రజలను రెచ్చగొట్టే పనులన్నూ చేయకూడదు. ఇప్పుడు ఈదురవస్థలో వదంతులు అనేవి అందులో అతిశయోక్తులతో కూడిన వదంతులు బరిపాటి అయిపోయినవి. ఒక్కొక్కప్పుడు ఏమీలేనిదే వదంతులు పుట్టుకొని వస్తవి. ఆ నీలివార్తలు బహుళ్యరగా దేశమం

(2 వ పేజి చూడుడు)



"బీహారు సంక్షోభ బాధ్యత బెంగాలు గవర్నమెంటుదే"

బెంగాలు ముస్లింలీగు ప్రెసిడెంటు హెచ్చరిక

మధుపూరు, (బీహార్) నవంబరు 13 : బెంగాలు ముస్లింలీగు ప్రెసిడెంటయిన మౌలానా మహమ్మదు అక్రమఖానుగారు యిలా ప్రకటించిరి.

బీహారు సంక్షోభానికి ముమ్మందుగా బాధ్యత వహించవలసినది బెంగాలు గవర్నమెంటు- ఈ బెంగాలు గవర్నమెంటు కేలము సుహ్రావర్దీగారి యధేచ్ఛా పాటంగా ఉంది కనుక బీహారులో నష్టపడినవారి దురవస్థలను గూర్చి శ్రద్ధవహించవలసిన బాధ్యత సుహ్రావర్దీగారిదై యున్నది.

నవరాళీలో అల్లరులు బయలుదేరగానే అసత్య అల్లరులు సాగించినవారికి అనుకూలంగా సుహ్రావర్దీగారు కొన్ని ప్రకటనలు చేసిరి. పత్రికలుపోయిన వార్తలను ప్రకటించకుండాకూడా సుహ్రావర్దీగారు పత్రికలనోరు మూయించారు, అధికార రీత్యా అసత్య వార్తలను ప్రకటింపజేశారు. ఈ విధంగా ఒక నెలరోజులు అనిచ్ఛిన్నంగా గడచినవి.

అనేకఘోరదురంతములు బెంగాలులో జరిగినట్లుగా అనేక ఊహాకల్పనలు చేయబడెను. ఈ ప్రచారము జరిగినందువల్లనే బీహారులో ఘోరరసక్షోభం జరిగింది. బెంగాలు గవర్నమెంటువారికి దూరదృష్టి లేకపోవడమే యిందుకు కారణం

ఫజ్లుక్ హక్కుగారి ప్రకటన

బెంగాలు మాజీప్రధానియైన ఫజ్లుక్ హక్కుగారు యిలా ప్రకటించారు.

నవకాళీలోను బీహారులోను జరిగిన విషయములను ఖండించుటలో మతసంబంధమైన విభేదభావములను మనము రానీయకూడదు. హిందువైతేనేమి, మరి ముస్లిం అయితేనేమి అతడు ముమ్మందుగా మనమనుష్యుడు కావాలి నవకాళీలోను బీహారులో దురంతములు చేసినవారు భగవదాజ్ఞను సృష్టిలో ఏర్పరచినకు చెందినవారో నిర్ణయింపజాలము. వారు హిందువులుకారు, మహమ్మదీయులు కారు వారు కేవలము మానవరాక్షసులు, నవకాళీలోను బీహారులోను జరిగిన సంక్షోభంలో కలిగిన జననష్టమును పరిగ్రహించినా వేయగల్గుదుమో లేదో సందేహాస్పదం కాని, యిటువంటి దుర్మార్గులు భారతజాతిలో నుండగలరా అనేది ఇంకా ఎక్కువైన సందేహముగా నున్నది.

ఢిల్లీలో కొట్లాటలు

పోలీసులు అనేకసార్లు కాల్చిరి

న్యూఢిల్లీ, నవంబరు 13: రాత్రి పదిగంటలప్పుడు సంక్షోభకారకులను చెదరకొట్టటానికోసము పోలీసులు అనేక పర్యాయములు తుపాకులు కాల్చినారు. కాల్పులల్లు ఎంతమందికి ప్రమాదము అయిందీ తెలియలేదు. నగరములో అనేకచోట్ల సంక్షోభము అయినట్లు తెలియవచ్చింది. అన్నివైపులనుంచీ గన్లు బయలుదేరింది. జనులు ఇండ్లలోనుంచి వీధులలోకి పరుగెత్తుకొని వచ్చినారు. నగరములో వివిధ ప్రాంతాలకున్నూ పోలీసుబలాన్ని పంపించినారు. సీనియర్ పోలీసు సూపరింటెండెంటున్నూ, డిప్యూటి కమిషనరున్నూ రాత్రి చాలా పొద్దుపోయేవరకున్నూ సంక్షోభము రాకుండా బందోబస్తు కార్యక్రమములో నిమగ్నులయి ఉన్నారు. పట్టణము అదుపు ఆజ్ఞలలోనే ఉంది.

ఉదయము అల్లరిమూకలమీద పోలీసులు పన్నెండుసార్లు తుపాకులు కాల్చినారు. ఎంతమందికి ప్రమాదము అయిందిన్నీ తెలియలేదు.

జడా హిందూరావు ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటలన్నరకు తిరిగి కొట్లాట ప్రారంభము అయింది. పోలీసులు తుపాకులు కాల్చినారు. కాల్పులవల్ల ఒకరు చనిపోయినారు. ఆ ప్రదేశములో మిలటరి కాపలా పెట్టినారు.

"మన మందరం మాలవ్యా మహా కుటుంబమునకు చెందినవారమే"

సానుభూతి సభలో ముస్లిం ప్రముఖుని ప్రకటన

మానవులలో మహోన్నతుడని అసెంబ్లీలో నెహ్రూప్రశంస

కాశీ, నవంబరు 13 నేటి మధ్యాహ్నము మణికర్ణికా ఘట్టములో పండిత మదనమోహనుని దహన సంస్కారము జరిగెను. దాదాపు కాశీ నగరవాసులందరు శవముతో వెంట వెళ్ళిరి. లేదా ప్రక్కన నిలుచుండి చూచుచుండిరి. పండిత మాలవ్యాగారు మ్రోణించిన 'రెక్టర్సులాజ్' పండి ఊరేగింపు ఉ॥ 9 గంటలకు బయలుదేరెను.

కర్ఫ్యూ ఉత్తరువు సడలింపు

కాశీనగర వాసులూ సభ గావించి పండిత మదనమోహనుని నిర్యాణమునకు మితిలేని సంతాపము వెల్లడించు తీర్మానము గావించిరి. ఈ సభలో పౌరులు పాల్గొన వీలుటకుగాను అధికారులు కర్ఫ్యూ ఉత్తరువు సడలించిరి. నగర ముస్లిమ్‌లీగు అధ్యక్షుడను మౌల్వీ అలూగారి కోర్కెపై పండిత మదన మోహనుని కుటుంబము యెడల సానుభూతి తెలుపు మరకొకటి తీర్మానంకింద తొలగింపబడెను 'మనము రెండు కుటుంబముల వారమైన యెడల సానుభూతి వెల్లడింప వీలగును. మనమందరము పండిత మదనమోహనుని మహా కుటుంబమునకు చెందిన వారము' అని పొగి పొరలి వచ్చుచున్న దుఃఖముతో మౌలానా గారనిరి.

జాతీయతకు పునాదివేసిన మహాశయుడు

న్యూఢిల్లీ, నవంబరు 13 : "పండిత మదన మోహన మాలవ్యా మానవులలో మహోన్నతుడు. నవీన భారత జాతీయత కు బునాదులు వేసిన మహాశయులలో నొకడు. సంవత్సరముల తరబడిగా ఆయన ఇటుకపై యిటుక పేర్చి, రాలుపై రాలు పేర్చి భారత స్వాతంత్ర్య మహాసౌధమును నిర్మించెను." అని నేడు భారత శాసనసభలో సభా నాయకుడగు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పిరి.

"మాలవ్యా పండితుని నిర్యాణముతో

(2-వ పేజి చూడుడు)

ఆహారవస్తువుల 40 కొత్త పరిశ్రమలు

ఢిల్లీ, నవంబరు 13: భారతదేశంలో ఆహారవస్తు సంబంధమైన 40 కొత్త యంత్ర పరిశ్రమలను ఏర్పాటు చేయుటకు కావలసిన ప్రభుత్వసహాయము చేసి వాటిని కంట్రోలు చేయుటకు ఇండియా ప్రభుత్వము సంకల్పించినది.

ఇందుకొరకైన ఏర్పాట్లు ఏరీతిగా జరుగవలెనో పరిశీలించుటకై 5 కమిటీలు ఏర్పాటుచేయబడినవి.

నైరృతి ఆఫ్రికాలో యూనియన్ ప్రభుత్వ విధానం సమర్థన

భారత మతకలహాల ప్రస్తావించుచూ 'ట్రస్టీషిప్' కమిటీలో స్మట్స్ ప్రసంగం

న్యూయార్కు, నవంబరు 13 : జాతి విచక్షణపై ఆధారపడియున్న విధానమును దక్షిణ ఆఫ్రికా అవలంబించుచున్నదని సంయుక్త దేశములసభలో భారత ప్రతినిధి గావించిన ఆరోపణకు ద. ఆఫ్రికా ప్రధాని జనరల్ స్మట్స్ నేడు సమాధానమొసంగుచు యిప్పుడు భారతదేశములో జరగుచున్న మతకలహములను గూర్చి ప్రస్తావించెను. ఇటీవల జరిగిన ఈ కలహములలో 5 వేలమంది మరణించి 13 వేల కంటేగా తీవ్రముగ గాయపడిరనీ, ఈకొట్లాటల సందర్భమున అమానుష కార్యములు జరిగెనని ఆయన చెప్పెను.

భారతదేశములో ఒకసంఘమునకు మరియొక సంఘమునకు మధ్యకల విచక్షణ

(2 వ పేజి చూడుడు)

ఇండియా గవర్నమెంటు

1954 సం॥వు 2¼% బుణము

దాదాపు రు. 35 కోట్లకు మితపరుపబడినది.

1946 నవంబరు 15 వ తేదీ తెరువబడి, నోటీసు లేకుండ ఆరోజుననే యెప్పుడైనను ముగింపబడును.

నామినల్ రు. 100/-కు జారీచేయు దర రు.99-8

చందాలు నగదుగాగాని చెక్కులద్వారాగాని తీసికొనబడును.

రిజర్వుబ్యాంకు ఆఫ్ యిండియా తాలూకు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మదరాసు ఆఫీసులలోను, ఇతరచోట్ల యింపీరియల్ బ్యాంక్ ఆఫ్ యిండియా బ్రాంచీలలోను, ఉ॥ 10 గంటలనుండి (స్టాండర్డు టైం) దరఖాస్తులు తీసికొనబడును.

పూర్తి వివరములు ఈ ఆఫీసులలో దేనియందుగాని, యే ట్రెజరీలోగాని తెలిసికొనవచ్చును.

భారత దేశంతో రాయబార సంబంధాల నేర్పరచుకొనుటకు ఐర్లెండ్ సంసిద్ధత: డివెలరా ప్రకటన

డబ్లిను, నవంబరు 13: భారతదేశపు రాయబారిని అయిర్లాండులో ఉండనిచ్చుటకును ఆయిర్లండుప్రభుత్వ రాయబారిని భారతదేశములో నుంచుటకును, యీ విధముగా యిండియాతో పరస్పర రాయబార సంబంధములు కలిగియుండుట మాకు సంతోషకరమేయని నేను ఆయిర్లాండు పార్లమెంటునందు ఆయిర్లాండు ప్రధానియగు డివెలెరాగారును ఆయిర్లాండు వైదేశికమంత్రియైన యీ మాండినూ పెరాగారును చెప్పిరి. భారతదేశముయెడ మా కెప్పుడును అత్యంత స్నేహభావమే కలదని చెప్పిరి. భారతదేశములో రాయబారిని నియమించు విషయమై వెంటనే ఉత్తరవులను జారీచేయుటకును ఆ విషయమై నేనేమియు ప్రస్తుతము సూచన



చేయజాలను, అని డివెలరాగారు సభలో చెప్పిరి.

భారతసేనను జాతీయమొనర్చు విషయమై విచారణకు ప్రత్యేక కమిటీ నియామకం

న్యూఢిల్లీ, నవంబరు 13 : ఏయేమార్గాల ద్వారా భారత సైన్యాలను జాతీయం చేయాలో నిర్ణయించడానికి ప్రభుత్వం ఒక కమిటీ నిర్ణయించిందని తెలుపుతూ ఒక ప్రభుత్వ ప్రకటన వెలువడింది. ఈ ప్రకటనను పురస్కరించుకొని, రక్షణ శాఖాసభ్యుడు స్టేటు కౌన్సిలులో ఒక ప్రకటన చేసు నిశ్చయించాడు కాని, పండిట్ మదనమోహన మాలవ్యా మరణం పట్ల సానుభూతి తెలుపుతూ సభ వాయిదా వేయబడిన కారణంగా, ఆయన ప్రకటన చేయలేకపోయాడు.

అప్పుడే పత్రికల్లో కొన్ని ఊహాగానాలు బయలుదేరాయి వీటిని పురస్కరించుకొని, ఈ విషయం పట్ల ప్రజలు అత్యంత శ్రద్ధవహించడాన్ని బట్టి వీలైనంత త్వరలో, స్టేట్ కౌన్సిలో ఒక ప్రకటన చేస్తానని తెలుపు ఈ ప్రభుత్వ ప్రకటన జారీ చేస్తున్నాము అని ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుతోంది.

భారతీయ సైన్యాలను ఏ విధంగా జాతీయం చేయాలో సలహా యివ్వవలసిందిగా కోరుతూ, సర్ యస్. గోపాల స్వామి అయ్యంగారి అధ్యక్షతను ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేసింది.

ఈ రోజు సాయుధ సైనిక శాఖాధ్యక్షులయం నుంచి వెలువడిన ప్రకటనలో యిలా ఉంది.

1946 అక్టోబరు 9 తేదీన రక్షణశాఖా సభ్యుడు బ్రాడ్‌కాస్టు ప్రసంగంలో వల్లడించినటు, తాత్కాలిక భారతీయ ప్రభుత్వ విధానాన్ననుసరించి భారతీయ సైన్యాలను జాతీయం చేయడంలో మార్గాలనన్వేషించేనిమిత్తం యీ కమిటీతోకూడిన ఒకకమిటీని ప్రభుత్వం నియమించింది. ఈకమిటీఅధ్యక్షుడు గౌ॥ సర్ యస్. గోపాలస్వామి అయ్యంగారు సభ్యులు: రైట్ ఆనరబుల్ హృదయనాథ్ కుంజ్రూ, మహమ్మదు యిస్మాయిల్, సర్దార్ బహదూర్ పురాణ్‌సింగ్ వీరితోపాటు భారత సైన్యాలు, వైమానిక శాఖలకు చెందిన 3 భారతీయ ఉద్యోగులు, మేజర్ జనరల్ హోదాకు తక్కువగాని ఒక బ్రిటిషు సైనికోద్యోగి యీకమిటీలో ఉంటారు

ఈకమిటీ కార్యదర్శిగా ఒక సీనియర్ ఇండియన్ సర్వీసుఉద్యోగి వ్యవహరిస్తాడు

గంటల పంచాంగం

వ్యయ సం॥ కార్తిక బ॥ సప్తమి 1946 సం॥ నవం 15 శుక్రవారం

శు॥ సప్తమి సా 4.29 ఆర్రే తె 4-5 వర్జ్యం సా 5 25 ల 6-58 బు.

బ॥ అష్టమి నవం 16 శనివారం

శు॥ అష్టమి ప 6-33 మఘ తె 4-5 వర్జ్యం సా 4-11 ల 5 46 కు

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ కార్తిక బ॥ సప్తమి శుక్రవారము

స్మట్స్ సమర్థనం

దక్షిణ ఆఫ్రికాలోని భారతీయుల యెడల యూనియను ప్రభుత్వము అనుసరించుచున్న వర్ణ వివక్షత విధానమును ఆక్షేపించుచు మిత్రరాజ్య సమితికి భారతదేశ ప్రభుత్వము చేసిన ఫిర్యాదు ఫలితములు ఇంత దారుణముగ నుండునని జనరల్ స్మట్స్ ఊహింపలేక పోయెను. ఐక్యరాజ్య సమితి సర్వ సభ్య సమావేశమునను, ట్రస్టీషిప్ సంఘ సమావేశమునందును భారతప్రతినిధి వర్గవాదము దాదాపు సభ్యులందరి ఆమోదమును పొందుటయు, తత్ఫలితముగ వైరృతిఆఫ్రికాను దక్షిణాఫ్రికాలో చేర్చుకొనవలెనను యూనియను ప్రభుత్వ ఆశలు విఫలమగుటయు యూనియన్ ప్రధానికి ఆగ్రహకారణము లైనవి. ట్రస్టీషిప్ కౌన్సిల్‌లో ఈజిప్టు, చెకస్లోవేకియా, రష్యా మున్నగు ప్రభుత్వముల ప్రతినిధులు భారత ప్రతినిధి సర్ మహారాజ్ సింగ్ వాదమును బలపరచిరి. వైరృతి ఆఫ్రికాప్రజల యభిప్రాయము తమ కనుకూలముగ నున్నదని యూనియన్ ప్రభుత్వము వారు తయారుచేసిన గ్రంథము వాస్తవ విషయముల మధ్యపరచి, కేవలము కల్పితకథలతో నిండియున్నదని చెకోస్లవేకియా ప్రతినిధి విమర్శించెను. దక్షిణాఫ్రికా ప్రభుత్వమున కింతటి ప్రతికూల భావము ఏర్పడుటకు కారణము భారతప్రభుత్వ ఫిర్యాదే నని గ్రహించి జనరల్‌స్మట్స్ మొన్న ట్రస్టీషిప్ సంఘమున ముఖ్యముగ భారతప్రతినిధి విమర్శలకు సమాధానమొసగుటకు ప్రయత్నించెను. కాని విఫలుడైనాడు. దక్షిణాఫ్రికా యూనియను ప్రభుత్వ వర్ణవివక్షత యావత్తు ప్రపంచమునకు సంబంధించినది. యూనియను ప్రభుత్వ తాత్కాలిక ప్రధాని హఫ్ మీయరు తెలిపినట్లు దక్షిణాఫ్రికా వర్ణసమస్య ప్రపంచ సమస్యలలో ఒక భాగమే. కనుక ఈ సమస్య తృప్తికరముగ పరిష్కారమైననేగాని, ఇతర ప్రాంతముల పాలించుటకు అర్హత దక్షిణాఫ్రికా ప్రభుత్వమునకు లభింపదు. జెనీవా ఒప్పందం ప్రకారమిప్పుడున్నట్టి ప్రాజాపత్యము కూడ అంతరింపవలసియున్నది.

బ్రిటన్, అమెరికాలు కేవలము స్వప్రయోజనములకు లొంగిపోక, ఇంతటి ప్రధానమగు సమస్యపై న్యాయమగునిర్ణయము చేయవలెను. ఐక్యరాజ్య సమితి తన విధ్యుక్తధర్మమును ప్రధాన విషయమున నిర్వర్తింప లేకున్నదాని ఉనికి నిరుపయోగమగును. తృతీయ సంగ్రామం అనివార్యమైనా అందుకు కారణము ఈ వర్ణవివక్షతే కాగలదు.

కామన్సు సభలో విన్‌స్టన్ చర్చిల్ ఉపన్యాసమునకును మొన్న ట్రస్టీషిప్ సంఘ సమావేశమునందు స్మట్స్ ప్రసంగమునకును; భావములలో, విశేష వ్యత్యాసమేమియు కన్పించదు.

దక్షిణ ఆఫ్రికాలోని వర్ణ వివక్షత, భారతదేశములోని మతకలహాలకు గల సామ్యమే మో తెలియదు. కేవలము భారతదేశమున అన్ని జాతులవారు ఇరుగుపొరుగున ఉన్నందువల్లనే ఈకలహములు చెలరేగినవనీ, ఇట్టి అశాంతి అరాచకమును నివారించుటకే తమ దేశమున అల్ప సంఖ్యాకుల దూరముగ ఉంచి, ఆర్థికముగ, సాంఘికముగ, రాజకీయముగ, వైజ్ఞానికముగ అభివృద్ధి కానివ్వకుండా తగిన కట్టుబాట్లు చేసినామని స్మట్స్ సమాధానమై యుండవచ్చును. ఏకమతస్థులలోనే వర్ణ వివక్షత నుపాటించుట ఎట్టి నాగరికతయో స్మట్స్‌ప్రధానే చెప్పవలెను. మతకలహాలు ఒక్క భారతదేశమునకే సంబంధించినవికావు. వెనుక యూరపు యావత్తు మతకలహములతో యుద్ధములతో సంక్షుభితమై పోయినది. స్మట్స్ చరిత్రను విస్మరించి కేవలము తమ చర్యలను సమర్థించుకొనుటకు భారతదేశమున ఇటీవల చెలరేగిన మతకలహముల సాకుగ తీసుకొనుట విపరీతముగ నున్నది. భారతప్రతినిధి వాదమును నిస్సారము చేయుటకీ ఆరోపణలు ప్రయోజనకారికావు. నేటి భారత మతకలహములకు కారణభూతులెవరో, ప్రపంచమునకు తెలియకపోలేదు. మతసమస్య ఇంత క్లిష్టమగుటకు బాధ్యులెవరో కూడ యావత్తు ప్రపంచమునకును తెలియును. బ్రిటిష్ కామన్సు సభయందు చర్చిల్‌లు, ఐక్యరాజ్య సమితి సమావేశము నందు స్మట్స్‌లు ఎలాంటి దుష్ప్రచారము చేసినను సత్యమును మరుగుపరచజాలరు. యూనియన్ ప్రభుత్వవాద మిందువలన బలపడుటకు బదులు బలహీనమైనది. ప్రపంచశాంతి సుస్థిరముగ నుండునట్లు చేయవలెనన్న ఇట్టి ప్రతిపక్షతుల నిర్మూలించుట అత్యవసరము. జాతీయ అల్పసంఖ్యాక సమస్యను వర్ణవివక్షతను ఒకే దృక్పథముతో విమర్శించుట భావ్యముగాదు. భారతదేశమందలి మతకలహముల సమస్య కేరళము భారత ప్రభుత్వమునకు మాత్రమే సంబంధించినది. కాని దక్షిణాఫ్రికా యూనియను ప్రభుత్వ వర్ణవివక్షత యావత్తు ప్రపంచమునకు సంబంధించినది. యూనియను ప్రభుత్వ తాత్కాలిక ప్రధాని హఫ్ మీయరు తెలిపినట్లు దక్షిణాఫ్రికా వర్ణసమస్య ప్రపంచ సమస్యలలో ఒక భాగమే. కనుక ఈ సమస్య తృప్తికరముగ పరిష్కారమైననేగాని, ఇతర ప్రాంతముల పాలించుటకు అర్హత దక్షిణాఫ్రికా ప్రభుత్వమునకు లభింపదు. జెనీవా ఒప్పందం ప్రకారమిప్పుడున్నట్టి ప్రాజాపత్యము కూడ అంతరింపవలసియున్నది.

బ్రిటన్, అమెరికాలు కేవలము స్వప్రయోజనములకు లొంగిపోక, ఇంతటి ప్రధానమగు సమస్యపై న్యాయమగునిర్ణయము చేయవలెను. ఐక్యరాజ్య సమితి తన విధ్యుక్తధర్మమును ప్రధాన విషయమున నిర్వర్తింప లేకున్నదాని ఉనికి నిరుపయోగమగును. తృతీయ సంగ్రామం అనివార్యమైనా అందుకు కారణము ఈ వర్ణవివక్షతే కాగలదు.

మాలవ్యా ప్రశంస

(1 వ పేజీ తరువాయి)

భారత రాజకీయములలో ఒక శకము సమాప్తమైనదని చెప్పవచ్చును. ఆరని వంటివారు అనేక కష్టములు నెదుర్కొనవలసి వచ్చిన కాలములో జీవించిరి. మనలో ననేకులము మాలవ్యా పండితుని వంటి జాతీయోద్యమ పాత నాయకుల సంప్రదాయములలో పెరిగియున్నాము. కాబట్టి నేను బాల్యములో రాజకీయములయందు ఆయన ననుసరించుచుండెడివాడ. ఒకానొక సమయమున మాలవ్యాగారి గంభీరవాక్పటిమ నన్ను ముగ్ధుని గావించెను. ఆయన అభిప్రాయములతో నేకీభవించువారుండవచ్చును. ఏకీభవింపనివారుండవచ్చును. కాని ఆయనను గౌరవింపని వారుండరు. మెచ్చుకొనని వారుండరు, ప్రేమాస్పదము, దయాపూరితము, నాధ్యాత్మస్వరూపమునను ఆతని మూర్తినల్ల ఆకర్షింపబడని వారెవ్వరును లేరు. ఇప్పుడు ఆమహోన్నతులగు మహాశయులలో నొక్కడు గతించినాడు. పరిణతమైన సమయమునకే ఆయన వెళ్లిపోయి యుండవచ్చును. నిరంతరముగా ఆయన బ్రతికియుండునని ఆశించువారెవ్వరు నుండరుగదా! ఐనప్పటికి యిది వియోగమే యగును ఒకానొక యుగముపోయి మరియొకయుగము వచ్చునప్పుడెట్టిందునో యిప్పుడు మన బాధను లట్టివిగానేయుండును మాలవ్యాగారు కేవలము సభలలోన, సమావేశములలోను ఉపన్యసించువట్టివారు, పనిచేయునట్టివాడు కాడు. ఇతర రంగములలో ఆయన సాధించిన మహాకార్యము లెన్నో కలవు కాశీ హిందూ విశ్వవిద్యాలయమువానిలోనొకటి మాలవ్యాజీ నిర్యాణమునకు సారభూతిచెందు సందేశము పంపవలసినదని సభవారిని కోరుచున్నాను. పూర్వము ఎసెంబ్లీ సభ్యుడును, సభవారిచే గౌరవింప బడినవారునగు సర్ ఎస్ శివస్వామి అయ్యరుగారి మరణమునకు సంతాపము దెల్పి సందేశము గూడ పంపవలెనని కోరుచున్నాను' అని పండిత నెహ్రూగారనిరి.

నేషనల్ కౌన్సిలులో ప్రశంస

అత్యంత ప్రతిభావంతులగు మన జాతీయనాయకులలో మాలవ్యాగారొక్కరు స్వార్థత్యాగముతో ఆయన నిరంతరముగా పనిచేసిన ఆయనమార్గమును యువకులు అవలంబింప దరుగుదు' అని స్టేట్ కౌన్సిలులో బిభ్రాత్యుడు మానిక్ తి దాదాభాయ్‌గారు చెప్పిరి ప్రాంత ఇంపిరియల్ లెజిస్లేటివ్ కౌన్సిలులో తాను పండితునితో కలసి పనిచేసినని చెప్పుచు, పండితుడు చేసినపనిని ముఖ్యముగా నిడివన ఆక్టు, ప్రెస్ ఆక్టు సందర్భమున ఆయన చేసిన పనిని ప్రస్తుతించెను

సభానాయకుడగు సర్దారు నిహ్లర్, పండిత కుంజ్రూగారు కూడ పండితుని గుణగణములు దేశభక్తిని, స్వార్థరహితత్వమును ప్రస్తుతించిరి మాలవ్యా పండితుని కీమవచ్చువారు భారతదేశములో ఒకరిద్దరుందు యున్నారని పండిత కుంజ్రూగారనిరి.

డా॥ పట్టాభి

డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు మాలవ్యా పండితుని మరణమునకు సంతాపము వెలిబుచ్చుచు నీలమ్ విజయరాఘవాచారిగారు మరణించిన కొద్దికాలమునకే పండిత మాలవ్యా మరణించుటవల్ల ప్రాతరకపు కాంగ్రెసువారుల తరము అదృశ్యమైనదనియే చెప్పవచ్చునని. 'ఆఖరు నిమిషమువరకు ఈ యిద్దరు మహాశయులు కాంగ్రెసును వదలకుండ అంటిపెట్టుకొనియుండిరి. శ్వేతాంబరధారియగు ఈప్రయోగ యోగిసత్తముడు తన జ్ఞాపకార్థమై ఒకసంస్థ నేర్పరుచుకొనెను. ఈసంస్థ ఆచంద్రతారార్కముగా వెలసి, భారత విజ్ఞానవికాసమునకు ఆయన నిరంతరముగా చేసిన సేవను, అమేయమైన దేశభక్తి నాటుచుండును. క్రాంతిపాతలు, ప్రాచ్య పాశ్చాత్యులు, జాతికాంధ్యాత్మికులు ఆయనయందు మూర్తీభవించినవి.

పూలానా అజద్ ప్రశంస

న్యూఢిల్లీ, నవంబరు 13. మనదేశమహాపురుషులలోమరియొకడు గతించెనని చెప్పుచు మౌలానా అబుల్‌కలామ్ అజద్‌గారు పండిత మాలవ్యా నిర్యాణము విషయమై ఈక్రింది విధముగా చెప్పుచున్నారు: 'రాజకీయ పోరాటముతోబాటు మహత్తరమైన నిర్మాణ కార్యక్రమమును నడుపకొనసాగించుట మాలవ్యా పండితునిలో విశేషము. కాశీ హిందూ విశ్వవిద్యాలయము ఆయనకు చిరస్మరణీయ స్మారకచిహ్నముగా నుండగలదు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి సంతాపము

బెజవాడ, నవంబరు 12: మద్రాసు అసెంబ్లీ సభ్యులైన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు యిలా అన్నారు:—

మాలవ్యా పండితుని మరణమువల్ల ఆధునిక భారతభూమిలోని మహోత్కృష్టులైన నాయకుని మనము గోల్పోయితిమి తన జీవితమంతయు దేశసేవకై అర్పించిన త్యాగజీవి. ఆయన జీవితము ఆవలివారు పుణ్యతరముల వారికి ఆదర్శప్రాయమైనది. ఈ నవయుగ మహర్షి ఆయన మనదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యము ఏర్పడేవరకు ఆయన జీవించిఉంటాడని మనము ఆశించియుంటిమి. ఆయన ఆత్మకు పరమేశ్వరుడు శాశ్వతమైన శాంతిని కలుగజేయుగాక!

శ్రీ గిరిగారి సంతాపము

మద్రాసు ప్రభుత్వ కార్మికశాఖా మంత్రితుగు వి. వి. గిరిగారు యిలా అన్నారు: నేటి కాంగ్రెసు మహానాయకులలో కెల్ల ఆయన అత్యధికవయోవృద్ధుడు. మాతృదేశాభిమానులలో అగ్రశ్రేణిలోనివాడు. కాశీ హిందూ విశ్వవిద్యాలయ ప్రతిష్ఠాపకుడు. ప్రపంచములో గొప్పగా చెప్పుకోదగిన మహావిద్యాపీఠములలో చేరినది అది. ఆయన మరణమువల్ల దేశానికొక గొప్పనష్టము వాటిల్లినది. కాని, ఆయన మనకు చూపినమార్గమునే మనము అనుసరించి మనదేశాభ్యుదయము నకై కృషిచేయవలసియున్నాము.

నెల్లూరు

నెల్లూరు, నవంబర్ 13: కీ॥ శే॥ పండిత మాలవ్యాగారి గౌరవార్థం నేడు విద్యాసంస్థలు, దుకాణములు మూయబడినవి. జాతీయ పతాకములు ఎగురవేసిరి. నగరమంతా నిచారిస్తున్నట్లున్నది.

స్వ. వి.

విశాఖపట్నం

విశాఖపట్నం, నవంబర్ 13: విశాఖపట్నంలో మాలవ్యాగారి గౌరవార్థం వ్యాపారస్థులంతా వారంతా వారే మూసివేసిరి. ముస్లిములు, పార్సీలు గూడ హర్తాళులో పాల్గొనిరి.

స్వ. వి.

మదరాసులో బహిరంగసభ

మదరాసు, నవంబరు 14: మదరాసు మునుపటురోడునందు ప్రభుత్వ మందిరమైదానంలో జరిగిన బహిరంగ సభయందు పండిత మదనమోహన మాలవ్యాగారి దేశసేవను కొనియాడుచు ప్రధాని ప్రకాశంగారు దీర్ఘోపన్యాసం గావించిరి.

ఆంధ్ర తమిళ కాంగ్రెసు సంఘముల యాజమాన్యమున సభ జరిగెను.

"గాంధీగారు రాజకీయ రంగంలోనికి దచ్చేవరకు పండిత మాలవ్యాగారు నాయకాగ్రణిగా నుండేవారు. మూల్తానులో పాతికేండ్ల క్రిందట జరిగిన హిందూ ముస్లిము కలహము కొట్లాటల కారణాలు విచారించుటకు కాంగ్రెసు సంస్థ మాలవ్యాగారిని పంపగా, వారు హిందూ నుస్లిము సఖ్యతకు ఎంతయు తోడ్పడి, ముస్లిములను పల్లెత్తు మాటనకడునేర్పగ ప్రవర్తించిరి. ఆ నాటి అల్లరులు నిజంగా మతవైమనస్యాలనుండి జరుగలేదు. భారతస్వాతంత్ర్య విరోధులు హిందూ ముస్లిము సఖ్యతి చెడగొట్టుటకు కల్పించినవని ప్రకాశంగారనిరి.

పండిత మాలవ్యాగారు ఎంతయు వాంఛించిన భారత స్వాతంత్ర్యం వారి జీవితకాలంలో చూడగల్గిరి. కేంద్రమున జాతీయప్రభుత్వ స్థాపనమే గాక, అందు ముస్లిములీగువారు చేరకపోయినా మాలవ్యాగారు చూడగల్గిరి. వారి జీవితం ధన్యమయినదని మదరాసు ప్రధాని నుడివెను.

"దేశసేవకుత్యాగానికి మహాదాదర్శంగా నుండదగిన మాతృదేశసేవాతత్పరతతో గడిపిన ధన్యజీవి, భారతదేశ పితామహుడగు పండిత మాలవ్యాగారి మరణమునకై విచారం తెల్పుచు మంత్రి వి. వి. గిరిగారు ప్రతిపాదించిన తీర్మానం సభవారందరు లేచినిలచి ఆమోదించిరి. సభవారి, సానుభూతి మాలవ్యాజీ కుటుంబమునకు తెలియజేయ సభాధ్యక్షుని కోరుచు మోకతీర్మాన మంగీకరించబడెను.

ఈ. నా. కాంగ్రెసు కార్యాలయం నిన్న మూయబడెను. పతాకం దించి ఎగురవేయబడెను.

స్మట్స్‌ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ప్రపంచములో మరేదేశములోను లేదని, భారతదేశములో నిమ్నజాతులవారు 5 కోట్లమంది యున్నారని, ఇట్టి దేశపక్షమునమాట్లాడు ప్రతినిధి ద. ఆఫ్రికాలో జాతి వివక్షత యున్నదని చెప్పుట సూచుగా లేదని స్మట్స్‌గారనిరి. నేను శోపంతో మాట్లాడుటలేదు. చాలా ఆవేదనతోను, దుఃఖముతోను, దుర్భరకష్టముల నందుచున్న కోటానుకోట్ల భారతప్రజల యెడల అపరిమితమగు సానుభూతితోను మాట్లాడు చున్నాను. భారతీయులు యిరుకులపై రాళ్లుగుప్పుతారు. ఇతర దేశములు వివక్షతజూపుచున్నవని చెప్పరాదు.

దక్షిణ ఆఫ్రికాలో కొట్టాటలు జరుగుటలేదని చెప్పుట ఆయన యిట్లనెను. ద ఆఫ్రికాలో అనేక జాతులవారు అనేక వర్ణములవారు, రంగులవారు కలిగియుచున్నారు. ఇట్టివారిమధ్య సంఘర్షణలు జరుగకుండా కొయుటకే వారిని కలియనివ్వకుండా ద. ఆఫ్రికావారు చేయుచున్నారు. ద. ఆఫ్రికా యీకొత్త నిర్వచనాపలేనను నూచనను స్మట్స్ నిరాకరించెను.

తూర్పు బెంగాల్‌లో గాంధీజీ సంచారం

చాందీపూర్ పరిస్థితి

దత్తపర, నవంబరు 12: గాంధిజీ సపరివారంగా, ఇక్కడికి మూడుమైళ్లు దూరంలో ఉన్న గోమటాలీ గ్రామానికి వెళ్లినారు. ఒకమాసంక్రితం గూండాలు ఈ గ్రామాన్ని ధ్వంసపటలం చేశారు. ఈ గ్రామాన్ని చూచి దగ్గర్లోఉన్న హరిజన వాడకు వెళ్లినారు. అక్కడి ప్రజలు తమ ఇబ్బందులను గాంధిజీకి నివేదించారు.

సాంప్రదాయ పరిస్థితులు

ఇటీవల ఇక్కడ జరిగిన కల్లోలాలో కనీసం 25 మంది హత్యగావింపబడినారని బెంగాల్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి వర్తమానం వచ్చింది. దాదాపు 300 మంది తమ ఆస్తిపాస్తుల వదులుకొని లేచిపోయినట్లు కూడా తెలుస్తున్నది

ఈనెల 8 వ తేదీన ఇక్కడున్న మిలిటరీ కాపలావళాన్ని ఎత్తివేసినారు. ప్రజల్లో తిరిగి భయం ఏర్పడి చాలామంది మూటాముల్లె కట్టుకొని ఇతర ప్రాంతాలకు వెళ్లిపోతూ ఉన్నారు.

చాందీపూర్ పట్టణ పరిసరాలలో ఇంకా అల్లరులు సాగుతూ వున్నట్లే తెలుస్తున్నది. ఒక స్వచ్ఛందసేవకుడు ఇక్కడికి 17 మైళ్ల దూరంలో ఉన్న ఒక గ్రామంనుంచి పడవలో వస్తూండగా నవంబరు 10 తేదీన 38 మందికి రాతులుబోటును అటకాయించినారు. అప్పట్నుంచీ అతను కన్పించడంలేదు.

గాంధీజీని బీహారు పొమ్మని

బెంగాలు మంత్రి మంసుద్దీన్ టెలిగ్రాము

దత్తపర గ్రామానికి కాంధిశిష్యులు విరివిగా వస్తూఉన్నారు. ఇంతవరకున్నూ ఆయా ప్రాంతాలలో చిక్కుపడి రాలేకపోయినవారు అందరున్నూ ఇప్పుడు దత్తపర చేరుతున్నారు.

గాంధీజీతో చౌముహాని గ్రామమువరకున్నూ సంచారము చేసిన బెంగాలు కార్మికశాఖామంత్రి మంసుద్దీన్ అహమ్మద్ బీహారురాష్ట్రములో నూంఘీరు భాగల్పూరు జిల్లాలలో ఇంకా సంక్షోభము సాగుతూఉంది అనిన్నీ గాంధీజీని వెంటనే అక్కడికి పోవలసిందనిన్నీ టెలిగ్రాము ఇచ్చినాడు.

శాంతితో చెలయుచున్నది. దౌర్జన్యయుతమైన ఆంతరంగిక కలహములు ద. ఆఫ్రికాలో లేవు. ఇక మీదగూడ దేశములో శాంతి యుండునట్లు చేయుటయే ద ఆఫ్రికా విధానము, అని ఆయన చెప్పెను. వైరృతి ఆఫ్రికాను పరిపాలించుటలో ద. ఆఫ్రికా అనులంబించిన విధానమును సర్ మహారాజసింగుగారు ఖండించక పోవుట గమనింపదగిన విషయమని, సింగుగారు ద. ఆఫ్రికా అంతరంగిక పరిపాలనమును నిరసించిరని స్మట్సుగారు చెప్పుచు యిట్లనిరి: "వైరృతి ఆఫ్రికా పరిపాలనము విషయమై భారత ప్రతినిధి ఎట్టి ఆరోపణచేయజాలకపోయెనని యిందువల్ల స్పష్టమగుచున్నది. మాండేటరీ కమిషనువారి నివేదికలు అనేకము ఆయన యెరుటనుండుటచేత మాండేటరీగాయూనియన్ ప్రభుత్వమును జరిపిన వ్యవహారముపై ఆయన ద. ఆఫ్రికాపై ధ్వజమెత్తజాలకపోయెను. వైరృతి ఆఫ్రికా పరిపాలనము మాండేటరీ కమిషనువారికి సంతృప్తిగొల్పెను. ఇదిగాక వైరృతి ఆఫ్రికా ప్రజాభిప్రాయము ద. ఆఫ్రికాలో లీనమగుటకు అనుకూలముగా నున్నది. ఈ ప్రజాభిప్రాయమును మన్నించి, వైరృతి ఆఫ్రికాను ద. ఆఫ్రికాలో చేర్చ సభవారు యిష్టపడనియెడల వైరృతి ఆఫ్రికాపై మాండేటరీ అధికారమైనను ద ఆఫ్రికాను వుంచవలెను అని ఆయన చెప్పెను.

ద. ఆఫ్రికా తన యూనియనులో నల్లవారియెడల అవలంబించుచున్న వివక్షణ విషయమై భారతప్రతినిధి గావించిన ఆరోపణలకు సమాధానమొసంగుచు మహారాజసింగు పక్షపాతముతోను అజ్ఞానముతోను అమాటలు చెప్పెనని. నల్లవారిలో స్థానికపరిపాలన కలదని, వారి విద్యకై చాలాదాక్షిణ్యము చిల్పింపబడుచున్నదని సాంఘికసేవకై ముంచివీర్పాటు చేయబడుచుండెనని పిల్లల విద్యకు గృహనిర్మాణమునకు యేర్పాట్లు జరుగుచుండెనని స్మట్సుగారనిరి. ద. ఆఫ్రికా ఆదిమవాసులు చాలా అభివృద్ధియైనవని, ఇట్టి కానిచో ప్రతి సంవత్సరము ద. ఆఫ్రికా వచ్చుటకు ఇతర దేశములవారెందుకు ఎగబడుదురని ఆయన అడిగెను. ఈ ముఖ్య విషయములన్నిటిని భారత ప్రతినిధి ఆలక్షపెట్టెనని చెప్పిరి. ఏమయినను నిర్ణయముచేయవలెనో వైరృతి ఆఫ్రికా ప్రజలకు తెలుపబడలేదని రష్యా ప్రధాని చెప్పిన మాటలను స్మట్సు నిరసించి అధికారులు న్యాయముగా అభిప్రాయం కనుగొనిరనిరి.

మాండేటుమ ధర్మకర్తృత్వమును త్రోసికి తీసికొనిరావలెనను సూచనను స్మట్సు నిరాకరించెను.

నెహ్రూ వివరణ

(1 వ పేజీ తరువాయి)

తూటా వాడిపిస్తాను. అంగటికో ప్రజలకు భయము పుట్టిస్తుంది. అదే మానసిక విప్లవము. ఆ సమయములో ఏమాత్రము ఒకరుడుకు అయినా సంతోషము రాకతప్పదు. ఈ దేశములో వర్గసంక్షోభాన్ని వివరించడానికి అనేకవిషయాలు చెప్పవలసివస్తుంది. అందువల్ల మరింత ద్వేషముకలుగ వచ్చును. ద్వేషము, దౌర్జన్యము ప్రచారచేయడము కల్ల దుష్ఫలములు అనుభవించక తప్పదు. మనము గాలిని రేగొలిపితే అది సుడిగాలి అయి ఊరుకొంటుంది.

తాత్కాలిక ప్రభుత్వము అనులోకి వచ్చింది మొదలు వర్గవైషమ్యాల విషయమే ప్రధానాంశము అయిపోయింది. ఆగస్టు 16 వ తేదిన కలకత్తానగర మహామారణహోమము అయింది. అది అయిన కొద్దిరోజులకే తాత్కాలిక ప్రభుత్వము ఆరంభము అయింది. మా పని అంతా దాని ఛాయలలో లీనము అయిపోయింది. ఈ స్థితిగతులలో మా చేతను అయినదంతా మేము చేయుకలిగినాము. ప్రస్తుత రాజ్యాంగవిధానము ప్రకారము ఏర్పడిన స్వతంత్రరాష్ట్రాల ప్రథకమునుంచి భారతదేశ ప్రభుత్వమువారు ఇందులో ప్రమేయము కలగచేసుకోరని ఈ సభవారికి తెలుసును. ఈ రాజ్యాంగ విధానము ప్రకారము ఇటువంటి విషయాలలో ప్రమేయము కలగచేసుకోవలసినవాడు గవర్నరు జనరలు; కాని గవర్నరు జనరల్ ఇక్కవున్నిల్ (అనగా గవర్నరు జనరలు కార్యవర్గము వారితో కూడిన గవర్నరు జనరల్ కాదు) అట్లా అయినప్పటికిన్నీ పెద్ద జవాబుదారి గల హోదాలో ఉన్నందువల్ల మా శక్తి వంచనము లేకుండా మేము చేయుకలిగిన దంతా మేముచేసినాము. కలకత్తా అనికానీ ఇతర ప్రాంతముఅనికానీ మేము భేదభావము లేకుండా ప్రవర్తించినాము. నవఖాలీఅయినా తూర్పు బెంగాలు అయినా బీహారు రాష్ట్రముఅయినా ఒక్కమాదిరిగానే భావించినాము ఈ దేశాన్ని అవరించిన విషమావస్థను మేము గుర్తించినాము. ఏరీతిగానైనా మహాఘోరం ప్రాప్తించకుండా ప్రయత్నము చేసినాము ఈ విషయములో మేము నిర్వ్యాపారులముగా ఉన్నామని లోకులు మమ్ములను నిందించినారు. ఈ విషయములో మేము బహిరంగముగా ఏమిచేయడానికిన్నీ వీలుకాకపోయింది. అసలు విషయముఅంతా తెలిస్తే మమ్ములను ఎవరున్నూ విమర్శించరు.

కలకత్తా మారణ హోమానికి ఒకదాని వెంట మరొకటి సంభవించిన అనేక సంఘటనలు కారణమైనాయి. తూర్పు బెంగాలు, నవఖాలీ, విషాద సంఘటనలు వీన్ని అనుసరించాయి. ఈ తూర్పు బెంగాల్, నవఖాలీ దారుణ సంఘటనలు, బీహారు భీభత్సానికి హేతు భూతములైనాయి. ఇప్పుడు యీ బీహారు భీభత్సం, యితర ప్రాంతాలలో పసు కృత్యాలకు మార్గాన్ని చూపిస్తున్నాయి. ఈ మారణ హోమానికి, యీ పశుత్వ ప్రదర్శనకు ఒకరి మధ్యఒకరి పోటీ జరుగుతున్నదా అని అనిపిస్తోంది. ఈ రాక్షసత్వాన్ని మనం అరికట్టకపోయినట్లయితే యావద్భారతదేశం అంధకారంలో పడిపోవలసిన దుర్గతుపడుతుంది. ఈ పశుత్వాన్ని నివారించడ సాధ్యంకాని విషయమని నేననుకోను.

సాంఘిక, రాజకీయజీవితాభ్యుదయాన్ని అరికడుతూ నిశ్శంఘుల విహారం చేస్తున్న ఈ పశుత్వాన్ని కేవలం, సైనిక బలప్రయోగం మీద ఆధారపడి నిర్మూలింపలేము. పలుసుబడిగల ప్రజానాయకుల సహకారముతోటే దీన్ని సాధించ గలుగుతాము. పరస్పర విద్వేషంతోటి, దౌర్జన్యంతోటి, ఏ సమస్యను మనరి పరిష్కరించ లేమనే విషయాన్ని మనం గ్రహించాలి.

ఇటీవల నేను బీహారు ప్రజాబాహుళ్యాన్ని చూచాను. పరిస్థితులు చెయిజారిపోయి ఉద్రిక్తులైనప్పుడు అమాయకులైన సామాన్యకర్షకులు యెటువంటి ఘోరాలను చేయగలుగుతారో నేను చూచాను. కలకత్తా దురంతాల ఫలితంగా అనేకమంది బీహారీలు తమ ప్రాణాలను కోల్పోయారని తెలుసుకొన్నాను. కలకత్తాలో మరణించిన వారి బంధువులు, అనేకమంది శరణార్థులు బీహారువచ్చి, గ్రామ గ్రామంలో కలకత్తా దురంతాల గాథలను ముఖ్యంగా సామాన్య ప్రజానీకంలో వ్యాపింపజేశారు. ఇంతట్లో నేనాఖాళీ, తూర్పు బెంగాలులో జరిగిన ఘోరమారణ కృత్యాలవార్తలు చేరాయి. ఈ వార్తలు ముఖ్యంగా, అక్కడ జరిగిన వేలాదివేల స్త్రీల అపహరించి, చెరచడం, బలాత్కార మతాంతరీకరణ, యీ ప్రజల్లో క్రోధాగ్నిని రగుల్కొల్పాయి. కొంతకాలంవరకు, కేంద్రప్రభుత్వం సైన్యపు సహాయంతోరకు సౌరలక్ష్యాలనిమాచాలా కేంద్రప్రభుత్వం ఏరూపమైన రక్షణ చర్యలను అవలంబించడ నికి పూనుకోనడంలేదని తెలియగానే, వీరి క్రోధాగ్ని తీవ్రతరమైంది.

తన అసమర్థతా ప్రదర్శనకు తాత్కాలిక ప్రభుత్వాన్ని కఠినంగా విమర్శించాను. ఇదిగాక ప్రజాబాహుళ్యంలో ఉద్రేకాన్ని రెచ్చగొట్టే అనేక సంఘటనలు బీహారులో సంభవించాయి. చాప్రా జిల్లాలోను, భాగల్పూర్ జిల్లాలోను, అక్టోబరు మాసాంతంలో అల్లర్లు సంభవించాయి. అక్టోబరు 31 వ తేదీన పాట్నాలో పెద్దఎత్తున అల్లర్లు జరిగాయి. ఈ అల్లర్లు గయమాంఘీరు ప్రాంతాలకు గూడా వ్యాపించాయి. సామాన్య కర్షక ప్రజానీకం తిరుగుబాటు చేసింది. దయాదాక్షిణ్యములనేవి లేకుండా యిండ్లు తగులబెట్టడం, ప్రజలను చంపడం జరిపారు. ఈ అరకొరాన్ని వినియోగించుకొని, సంఘ విద్రోహులు గూండాలు విజృంభించారు. కొన్ని ప్రాంతాలలో యీ గూండాల నాయకత్వమే ప్రబలింది. రాకపోకల సౌకర్యాలు స్థంభించినకారణంగా కొన్నిప్రాంతాలలోనికి యితరులు వెళ్లడానికి, వీల్లేకపోయింది. సామాన్య ప్రజాబాహుళ్యంచేసిన యీ తిరుగుబాటు దాదాపు ఒక వారంరోజుల వరకు సాగింది. ఎంతతొందరగా యీ విజృంభణ జరిగిందో అంత తొందరగానే అది సమసిపోయింది. ఇంతత్వరగా యిది అణగిపోవడం చాలా గణింపదగ్గ విషయమే. మిలటరీ తరువాత శాంతి స్థాపనకు తోడ్పడ్డప్పటికి ముఖ్యంగా ఎక్కువమంది బీహారీయులే రాష్ట్రంలో శాంతి నెలకొల్పడానికి బాగా కృషిచేశారు. అన్ని గ్రామాలలోకి వెళ్లి అక్కడి రైతులకు వారు ప్రబోధించారు. అదిగాక, బీహారు అల్లర్లు సమసిపోకపోతే ఆ మరణాంత ఉపవాసదీక్ష కైకొంటాను, అని మహాత్ముడు చేసిన కఠోర నిర్ణయానికి సంబంధించిన వార్తలు గూడా సకాలంలో అందడంచేత ఈ అల్లర్లు అణగిపోవడానికి కొంతకారణమైంది.

మిలటరీ కాల్పుల ఫలితంగాను, ఉద్రిక్తులై విజృంభించిన ప్రజలు చంపడం మూలంగాను, అనేకవేలమంది ఈ అల్లర్లలో మరణించారని అబద్ధపు వార్తలు ప్రచారం చేయబడ్డాయి. కాని ఎంతమంది యీ అల్లర్ల ఫలితంగా అనుచులు కోల్పోయారో సూటుగా సంఖ్యగూడా చెప్పడం యిప్పుడు సాధ్యపడదు. కాని వార్తాపత్రికల్లో ప్రచురింపబడ్డ సంఖ్య అబద్ధమని చెప్పవచ్చు. వార్తా పత్రికల్లో ప్రచురింపబడ్డ సంఖ్యలు, అల్లర్లు జరిగే ప్రాంతాల నుండి పారిపోయి శరణార్థులుగా వచ్చినవారు చెప్పినదాన్ని ఆధారంగా చేసుకొని క్రమరింపబడినవి.

ఒక వారంలోనే బీహారు పరిస్థితులు అదుపులోనికి తీసుకొని రాబడ్డాయి. ఇప్పుడు రాష్ట్రమంతా ప్రశాంతంగానే వుంది. ప్రాణరక్షణార్థం పారిపోయి వచ్చి

శం మనది కాబోతోంది
బట్టా, మనతిండీ మనమే తయారు
నే అవసరమెట్టిదో మన ఆరోగ్యం
మన మందులతోనే బలపరుచుకొను
నట్టిదే.
ల మూలికాసారము

కె. డబ్ల్యు. డిపాస్
ప్రిపటానికా
దేశపు మందులేమీ కలియనిది, పిన్న
క పెద్దలకు కూడాను, వివరాలన్నీ
లోగలవు. మొదటి మోతాదుకే
కనిపించి విదేశవస్తు వ్యామోహమును
పంపగల దిదియే
సీసా 1 కి రు 1-8-0
మోతా 1 డౌన్సు సీసా 0-5-0
అన్ని అంగళ్లలోనూ కొనుడు.
సోల్ ఏజెంట్లు
మస్. నారాయణ సన్సు,
హెడ్ ఆఫీసు, కాకినాడ
వి. రాజగోపాలన్,
బ్రాంచ్ ఆఫీసు, జి టి మద్రాసు.

ప్రకటన

విశాఖపట్నము సబ్ జడ్జి కోర్టులో
విశాఖపట్నం డి॥ మనసబు కోర్టు ఘనులు
O. S 249/46 E. P 89/47
వాది విశాఖపట్నం కమర్షియల్ కార్పొ
రేషను సెక్రటరీ
ప్రతివాది కొల్లూరు మత్యాలు.
అనకాపల్లి తాలూకా గుల్లిపిల్లి
గ్రామములో ప్రతివాదికి వుండుచున్న
Ruston Engine, 22 to 24 Horse
Power రు Rice & Ground nut Mill,
సదరు మిల్లు వున్న సుమారు 0-50 సెంట్ల
భూమిన్ని అందలిగోడలు, పెద్దు వగయి
రాలు, పై కోర్టుయెదుట 10-1-1947 తేది
వుదయము 11 గంటల లగాయతు సాయం
కాలము 5 గంటలవరకు వేలువేయబడును
కోర్టువారిపాట రు 3,000-0-0
విశాఖపట్నం 8-11-46 } కొల్లా సూర్యారావు.
బి.ఎ బి ఎల్ వాది ప్లీడరు

ఉబ్బసము
ప్రపంచ ఖ్యాతిగాంచిన లక్షణఖూతి ఉబ్బసమును
ఒక మోతాదుతోనే గాట్టును 8 12 46 పొర్డమినాడు
తీసుకోవలెను జాబులు ఇంగ్లీషులో వ్రాయుడు
SEBAK SREE JANAKI SEWASHRAM,
Chitrakot U P

ఎవరివృత్తి వారు చేసుకోవడమే నేటి మనదుస్థితి నివారణమార్గం

ఉత్తరవిశాఖజిల్లా నీటివసతి, గ్రామాభివృద్ధి మహాసభలో డాక్టర్ పట్టాభి ఉద్బోధ

విశాఖపట్నం, నవంబరు 11

"శతాబ్దమున్నరపైబలుకు పంచీ మనపై పరిపాలన సాగిస్తున్న పరాయి ప్రభుత్వం ఆఖరుకు తినడానికి అన్నం లేకుండా చేసింది ఈ గడ్డుకాలంలో మనకు మనం తిండి, గడ్డి, ఇలు సమకూర్చుకోవడం ఎట్లా? తినుబండారాలు యెక్కువ చేసుకోవడానికి ఏమిసాధనసంపత్తి వుండాలి? ఎవరు ఏ విధంగా నడుచుకుంటే ఇవి సమకూరుతాయి? ఎన్నాళ్లలో, ఎంత శ్రమతో ఏమిచేస్తే ఈ సమస్యలు పరిష్కారమవుతాయి? దేశంలోని 70 లక్షల గ్రామాలు స్వయంపోషకం కావాలంటే ఏ పద్ధతులను ఆచరణలో పెట్టాలి? ఇదే ఈ నాడు ప్రతి భారతీయుని బుర్రలో నూ ఉన్న ఆలోచన దేశస్థులకు ఎట్టకేలకు స్వరూపజ్ఞానం కలిగింది. చైతన్యం పుట్టింది బ్రిటిషువారు ఇక్కడ్నించి దయచేయవలసిన స్థితివచ్చింది మనం గ్రామాలనూ పట్నాలనూ సరిదిద్దుకొని కృషిచేయవలసివున్నది" అని డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు నిన్నను టెక్కలిలో జరిగిన ఉత్తరవిశాఖజిల్లా నీటివసతి, గ్రామాభివృద్ధి మహాసభాధ్యక్షు పీఠంనుంచి సెలవిచ్చారు

మహాసభకు జిల్లాలోని రైతులు, కాంగ్రెస్ సేవకులు, ప్రచారకులు, ఎం ఎల్ ఏ లు ఒరిస్సా ఆంధ్ర ప్రముఖులు, భూస్వాములు మొత్తం షుమారు 10 వేలమంది హాజరైనారు అనేక సంఘములవారు పట్టాభిగారికి స్వాగత సన్మానపత్రాలు సమర్పించారు

సభకు ముందు అధ్యక్షులు పట్టాభిగారినీ, ఆరంభకులు శ్రీ జి శివస్వామయ్యగారు గారినీ 116 జతల ఎడ్లను కట్టి, రథంలో ఊరేగించారు

ప్రారంభోపన్యాసం

శివస్వామయ్యగారు ప్రారంభోపన్యాసంలో ఇల్లా అన్నారు

వెనుకటి కాంగ్రెస్ ప్రభుత్వం తయారు చేసిన జమీందారీ ఎంక్వయిరీ రిపోర్టు ఇప్పటి దేశకాలపరిస్థితులకు వెనుకబడ్డది ఈ డిశంబరు 7 వ తేదీని మన మద్రాసు ప్రధానిగారు యీ జమీందారీబిల్లు మన శాసనసభలో పెట్టబోతున్నారు జమీందారీ విధానమే రద్దుకావాలి జమీందారీ రైతులస్థితి యెంత అన్యాయంగావున్నదో అందరికీ తెలిసినదే జమీందారు తన జమీలోయున్న గ్రామకంఠాల్లో పశువులబీళ్లు అడవులు తన రైతులను పెట్టకొట్టాలు చేస్తేనేగాని ముట్టుకోనియడు ఒకచన్నగెడ్డకు ఒక్కపుసయున్న జమీన్ రైతుకట్టే శిస్తుకూ, రెండవపైపునయున్న జరాయితీ లేక యీ నాం రైతుకట్టే శిస్తుకు ఎంతో తేడా కన్పిస్తోంది

జమీందారు రైతుక్రేమున్న చూడడు ఒక్కుమ్మడిగా యీ జమీందారీలను యెత్తివేయుటకు యేమి చేయాలన్న విషయంలో పలుపురు పలువిధంగా భావిస్తున్నారు జమీందార్లకు వారి వారోదాకు వారి ఆస్తిపాస్తులను బట్టి పరిహారం విచ్చుటయా? లేక మనోవృత్తిగా సాలీనా కొంత మొత్తం విచ్చుటా అన్న యిపు డాలోచింప వలసినది

ప్రభుత్వం బిల్లు పాస్ చేసి చెయ్యడంతోనే జమీందారులు వళపస్థుకుంటేనే మేలని కొంద రంటున్నారు 1802 పెర్మనెంటు సెటిల్ మెంటు నాటి శిస్తువిధానం రైతుకు కొంత మేలు కూర్చుతుంది

మన దేశంలో ఆహారసమస్యకు లాభం చెయ్యాలంటే రైతులు, రైతు కూలీల విషయంలో కాపుదల కావాలి పట్టా భూమి వంశం వృద్ధవుతున్న కొద్దీ చీలికలై క్షీణించినపుడు రైతుస్థితి బాగుపడదు పంటభూమి తగ్గటంచేత తమ పండించగలిగేటంత పండించలేదు బీద రైతులకు లాభాలు రాకుండాచేసే, యిబ్బందులు తొలగాలి

గ్రామంలో రైతుకు ఆక్రమణహక్కు యిస్తాము పరపతి సంఘాల ద్వారా వ్యవసాయశాఖ ద్వారా విత్తనాలనురించి సహాయపడతాము కాని యీ పరపతి సంఘాలలో 100 కి 10 వరకు పలుకుబడిగల వర్గాలే వుపయోగించుకోడం, సహాయం పొందడ మవుతుందిగాని మిగత 90 మందికి దిగువ తరగతివారికి యెట్టి సహాయం అందదు కనక 5, 6, గ్రామాలొక కూటముగాచేసి ఆయా గ్రామాల్లోని రైతు బృందాని కంతకూ పరపతి సంఘాల విని యోగం, రైతు అవసరాలను, వ్యవసాయ పద్ధతులను ప్రబోధించేసే సంఘాలు నెలకొల్పాలి

ఆపైన డాక్టర్ పట్టాభిగారు ఆధ్యక్షోపన్యాసం చేస్తూ, మొదట ఉదహరించిన అభిప్రాయాలు వెలిపుచ్చి ఇల్లా అన్నారు మన గ్రామాలలో అందరూకూడా ఎవరి వృత్తి వారు చేసుకోక, నిర్లక్ష్యం, సులభాలసత్వం పెంచుకోవడంవలనే మనం ఈ స్థితికి వచ్చాము తిరిగి ఎవరి వృత్తి వారు క్రమంగా చేసుకోవడమే ఇందుకు మందు.

తర్వాత పట్టాభిగారు రాష్ట్రంలోని నీటివసతులను గురించి ఇల్లా అన్నారు

మన రాష్ట్రంలో, అందు ముఖ్యంగా ఆంధ్రదేశంలో, యస్ వి రామమూర్తి పంతులుగారు వచ్చేక తుంగభద్రా ప్రాజెక్టు పోలవరం ప్రాజక్టు - డుదూమా ప్రాజెక్టు ముదలైనవి తలపెట్టారు వెనకటి ప్రభుత్వాలకు యెక్కడ యేస్కీము ఎల్లా నడిపితే ఆయాప్రాంతాల్లో యిరిగేషన్ అయి భూములు ఫలవంతమగునో చూడవలసిన బాధ్యతయున్నదనూ ప్రజాచైతన్యం మాటవడింది ఇప్పుడు మీజిల్లాలో మీ జిల్లా నాయకులద్వారా మీకు అవసరమైన ఇరిగేషన్లు మీకు బాగా తెలుసు గనుక మీ మంత్రులకు మీరు చూపించి చెప్పగలుగుతున్నారు బాధ్యతగల ప్రజాప్రతినిధి ప్రభుత్వాలు గనుక వాటిని యెప్పుడాచరణలో పెట్ట దేశంలో తిన తిండి, కట్ట గుడ్డ ఈలోటు తీరుస్తామా అని చూస్తున్నారు ఐతే తుంగభద్ర ప్రాజక్టుకు మద్రాసు, మైసూరు, నిజామ్ ప్రభుత్వాలూ, డుడుమాకు, మద్రాసు ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాలూ ఎంప్రతించి కార్యవిధానానికి వచ్చినట్లే యిక్కడ మీ జిల్లాలోని కంశధారా మొదలగు ప్రాజక్టు విషయంలోనూ ఉభయ ప్రభుత్వాలూ కలసి పంప్రపతించాలి ఇందుకు వాలీ అథారిటీస్ అనుకమిటీలు ఆయారాష్ట్ర ప్రభుత్వాలేర్పాటు చేసుకోవాలి

అనంతరం, మీరట్ కాంగ్రెసులో 18 సంకల్పములు దాటిన శ్రీ పురుషులంతా కాంగ్రెసు సభ్యులుగా చేరవచ్చునే సిద్ధాంతం వస్తుందని, మద్రాసు ప్రధాన మంత్రి ప్రకాశంగారు పెట్టిన టెస్టయిల్ పాలసీని శ్లాఘించారు అందరు అమోదించి ఆచరించాలన్నారు

భాషాప్రయుక్తరాష్ట్రాల నిర్మాణమును గురించి మాట్లాడుతూ, ఈ విధముగా రాష్ట్రాలేర్పడితే వుండవలసిన దసీ, మనలో మనము ఒకదేశం వారమని, మనమంతా భారతీయులమనీ, మనరాష్ట్ర సరిహద్దు సమయంలోగాని భాషా ప్రాముఖ్య విషయంలోగాని యెవరున్నూ ఈ విషయాన్ని మరువరని తమ ఉద్దేశమనీ అన్నారు బెంగాల్ పంజాబ్ బీహారు పరిస్థితులు చూచుచునే యున్నాము వింటునేయున్నాము ప్రతిరాష్ట్రంలోను మెజారిటీ మైనారిటీలు గల జనులంటారు విధిగాను ఒకరాష్ట్రంలో మైనారిటీగా యున్నవారే యింకో రాష్ట్రంలో మెజారిటీగానూ వుంటారు మెజారిటీవారు రాష్ట్రంలోని మైనారిటీ వారి హక్కులను యెక్కడను యెప్పుడును భంగపర్చరాదు విద్యాసౌకర్యములలో దృష్టిభేదముండరాదు అన్నారు

తీర్మానములు

తర్వాత ఈ దిగువ తీర్మానాలు చేయడమైనది ఉత్తర విశాఖజిల్లాలోని నీటి పారుదల వ్యవసాయఘనులకు జరగుటకును పంటలు సమృద్ధిగా పండి జిల్లా ఆహారకొరత తీర్చుటకును వంశధార, నాగావళి మహేంద్రతనయ, హంసరాణి, బాహుదా, పాడిగాం ప్రాజక్టులను వెంటనే నిర్మించాలనీ ఈ జిల్లా స్వయంపోషకత్వమునకు గాను జిల్లాలోని బంకోబస్తు గ్రామాల్లోనూ నిర్మాణ కార్యక్రమము సాగాంధీమహాత్ముని నిర్మాణ కార్యక్రమ సూత్రము ప్రకారం ప్రవేశపెట్టాలనీ విశాఖజిల్లా కడుపెద్దది యగుటచే సత్వరమే యీజిల్లా విభజించి శ్రీకాకుళం, పార్వతీపురం, చీపురుపల్లి తాలూకాలను ప్రత్యేకజిల్లాగా యేర్పర్చి ఆ జిల్లాకు చిత్తూరులను ముఖ్యపట్నంగా నిర్ణయించవలసిందనీ, మద్రాసు ప్రభుత్వం వారి కోరదమైనది ఉత్తర విశాఖజిల్లా యిరిగేషను గ్రామాభివృద్ధి సంఘంవారు యింతవరకూ చేసిన కృషిని అభినందించదమైనది మద్రాసు ప్రభుత్వమువారి టెస్టయిల్ పాలసిని ఆమోదించడమైనది

సందేశాలు

మహాసభ విజయవంతంగా జరగాలని ఆస్తూ రవ్వ బ్రహ్మంపిన్నె, రామకృష్ణం రాజు, భావ్యం అయ్యంగార్, బచ్చు జగన్నాథదాసు, బరిస్సా ప్రధాని హరికృష్ణ మెహతాబ్, మాలతీదేవి, బెజవాడ గోపాలరెడ్డిగార్లు సందేశాలు పంపించారు

ప్రభుత్వ వస్త్రవిధానం

విమర్శలకు ప్రకాశంగారి జవాబు

ప్రధానమంత్రి ప్రకాశంగారు యిట్లు ప్రకటించుచున్నారు

అక్టోబరు 11వ తేది ప్రకటనలో అంతకు ముందువచ్చిన విమర్శ లన్నింటి? వివరంగా జవాబు చెప్పియుంటిని తరువాతవిమర్శలకు ఇవుడు చెప్పుచున్నాను

అన్నిరాష్ట్రాలకు ఒకేవిధమగు వస్త్రవిధానం కేంద్రప్రభుత్వంవారు నిర్ణయించాలని స్టేటుకౌన్సిలులో సర్ ఎస్ గోపాల స్వామయ్యంగారి తీర్మానం సూచించుచున్నది ప్రస్తుత మున్న న్యాయసమ్మతమగు పద్ధతికి యిది విరుద్ధం రాష్ట్రప్రభుత్వాలను సంప్రదించంది ఏ కేంద్రప్రభుత్వమూ, ముఖ్యంగా యిపుడున్న ఇటరిం ప్రభుత్వం సదరు తీర్మానంపై చర్య తీసుకోదు దాన్నిగూర్చి కేంద్రప్రభుత్వంవారు మా ప్రభుత్వాన్ని సంప్రదించినపుడు బదులు చెపుతాను

ఈ ప్రభుత్వవిధానం ప్రత్తి ఉత్పత్తికి చెడుగన్న విమర్శకు నేరి సమాధానం చెపుతాను ఇతరవిమర్శలు యీ దిగువరీతి గలవు

(1) అ భా చరఖా సంఘంగారు యింతవరకు చేసినపని చూస్తే ప్రభుత్వం వారి ఖద్దరువిధానం ఎంతో జయప్రదంగా నుండే అవకాశ అగుపడదని ఒక విమర్శ

(2) 1935 ఇండియాచట్టం 297 సెక్షను ప్రకారం యితరరాష్ట్రాల మిల్లుస్త్రాల దిగుమతి యీ రాష్ట్రంలోకి రాకుండా నిషేధాజ్ఞ వీలులేదు. కనుక ఖద్దరస్కీము ఫలవంతంకాదని

మొదటి విమర్శచేయువారు ఖద్దరపరిశ్రమ వ్యవసాయప్రాధాన్యతగల గ్రామీయులకు మంచి ఉపయుక్తమగు గృహపరిశ్రమయని అంగీకరించుచున్నారు ఇది కేవలం మాటమర్యాద కంటున్నారు ఈ గృహపరిశ్రమ ఎంతవరకు అభివృద్ధిచేయవచ్చునని గాని, పరిశ్రమ పెంపొందుటకు దృఢసంకల్పం కలిగించు అనకూలపరిస్థితు లేర్పరచనిది యీ ఖద్దరుపరిశ్రమ ప్రోత్సాహం కొగలదా లేదా యనిగాని, వారాలోచించలేదు పేరొక లాభకరమగు పని లేనపుడు అధిక సంఖ్యాకులగు గ్రామప్రజలకు ఖద్దరు పరిశ్రమ చాల తగియున్నదని గుర్తించి దాని ఉపయోగం గూర్చి నిజంగా నమ్మినవారమయి లే, గాంధిమహాత్ముడు చెప్పినట్లు, మన మనో నిశ్చయం ప్రకారం చేయవలాలి కాని, కావలసిన వస్త్రాలు మిల్లుల పెంచుటచే రాగలవని ప్రజలందరికి నమ్మకం కల్గునట్లు చేయుచో గ్రామస్తులకూడా ఖద్దరు ఉత్పత్తికి పూనుకొంటే పట్నాలవారికి మంచి సన్నని మిల్లు వస్త్రాలిచ్చి తమను ఖద్దరతో కృప్తిపడమంటున్నారని గ్రామస్తులు అనుమానపడరాదు అంతికన్న యీ విమర్శకులు, మిల్లులు త్వరగ పెంచి ప్రభుత్వం వారి నిరర్థకపు సహాయంతో ఏదో రీతి పాటుబడు ఖద్దరుఅతివాదులకు యీ ఉపయుక్తమగు ఖద్దరుపరిశ్రమను విడిచిపెట్ట వచ్చునట వీలుగా నుండును.

అ భా చరఖాసంఘం

స్వలాభపరులగు, గతప్రభుత్వాలనుకలిగించిన అనేక ప్రతిబంధకాలను దాటి దృఢ సంకల్పంతో ఖద్దరు యద్ధాన్ని సాగించుకున్న అ భా చరఖాసంఘంవీరులు చేస్తున్నపనిని యీవిమర్శకులు చులకన చేయుచున్నారు అ భా చ సంఘంకాక యితర ప్రైవేటు సంస్థలు ఎంత ఖద్దరు తయారు చేస్తున్నవో అదిఎంత జయప్రదంగానుందో యీవిమర్శకులు గమనించలేదు నేతమిలులు విశేషంగానున్నకోయంబత్తూరు జిలాలో నె అ భా చ సంఘంవారి కృషిఫలితం గమనించిన చాలును, మా ప్రభుత్వంవారి విధాన ఫలితంగా ఏప్పుడు అనుకూల పరిస్థితులలో వారి స్కీములన్నీ జయప్రదంగా కొనసాగగలవని నమ్మకం కలదును

ప్రజాప్రతినిధుల ప్రభుత్వం బాధ్యతతో ప్రభుత్వానివుండే అధికారబలముంటటతో పూర్ణ విశ్వాసంతో భారీయెత్తున మొదటిసారి ప్రారంభించి నిర్వహించుచున్న ఖద్దరు కార్యక్రమ విదియు యీ విమర్శకులు గమనించకుండుట కొప్ప పొరబాటు అట్టి కార్యక్రమంయొక్క భావి ఫలితం, అనేక ప్రతిబంధకాలమధ్య, యీకరులు లేరనా అయితే పుంజాలు తెంపుకో పారిపోయే పరిస్థితులలో అ భా చరఖా సంఘం ఉద్యోగులు పరిమిత కృషి ఫలితంతో పోల్చి చూడరాదు కాని, యీ అనుభవజ్ఞులగు అ భా చ సంఘ ఉద్యోగుల సహాయం ప్రభుత్వంవారి ఖద్దరు స్కీములు నిర్వహించుటకు లభించింది ఆవిమర్శకులు విమర్శలు గ్రహించాలి పంజాబులో మిలుకూలు పరిశ్రమ అత్యల్పం కనుక 60% వంతు వస్త్రాల ఉత్పత్తి చేతినూలు పైనే ఆధారపడియున్నదని కేంద్ర ప్రభుత్వంవారు నియమించిన కాట్టన్ టెండింగు కమిటీవారు తెలిపియున్నారు మన రాష్ట్రంలో అటాగాక, నేమ్గాల ఉత్పత్తిలో 3% వంతు మాత్రమే చేతినూలు గిలియుండుటకు, నూలు మిల్లులను యింతయెక్కువగా కొనసాగనిచ్చుటే కారణం.

మిల్లువస్త్రుని పేధం

ఇతరరాష్ట్రాల మిల్లుపరకు యీరాష్ట్రములో విశేషంగా దింపేస్తారని రెండో రకం విమర్శకు లంటారు ప్రస్తుతం ఇండియా అంతటి మిల్లువస్త్రాల పంపకం కంట్రోలు పద్ధతిని జరుగుచున్నది. కనుక ఈ కంట్రోలు పోయినాకగాని ఇండియా చట్టం 297 సెక్షను అమలు జరుగదు ప్రభుత్వంవారి కార్యక్రమం కొనసాగినచో యీ రాష్ట్రప్రజలలో ఖద్దరు అభిమానం విపరీతంగా పెరుగన ఖద్దరు ఉత్సాహం పెరిగినంత మేరకు, యితర రాష్ట్రమిలువస్త్రాలకు గిరాకీ తగ్గును ఈ రాష్ట్రానికి ఎంత కావలసియుండునో అంత మిల్లుపరకే యితర రాష్ట్రాలవారు పంపుతారు కాని, వేరకదానంగా యెగుమతి చేయరు. కొనేవర్తకులుకూడ ఎంత లుకుండో అంతే దిగుమతిచేస్తారు. రాష్ట్రాలలోనికి వస్త్రాల యెగుమతి దిగుమతులు బాగుగ కంట్రోలు చేయబడుచున్నవి ఈ కంట్రోలు యింకకొంతకాలం కొనసాగదనకోరాదు కంట్రోలు పోయినచో యేర్పడు పరిస్థితులను చక్కబెట్టుటకు తగు శాసన నిర్మాణాధికారం రాష్ట్రప్రభుత్వాలకు యివ్వకపోరు అట్టి మార్పులు రాజ్యాంగ పరిషత్తు సభలో త్వరలో చర్చించబడును ఈలోగానే అట్టి అధికారాలవసరమయినా అడిగి తీసుకుంటాం

మంచిది ఉపయుక్తమయినదని తోచి నిర్ణయించిన కార్యవిధానం జయప్రదంగా కొనసాగించలేని పరిస్థితు లేర్పడినచో ప్రభుత్వంగాని, శాసనసభగాని రాష్ట్రప్రజలంకాని ఊరకోరు

ఇదిగో! ఇదిగో!
మద్రాసు అంతా పిలుస్తున్నది.
ముఖ్యమైన సంగతి!
వెల్లింగ్టన్ (మద్రాసు)
నవంబరు 18, 19, 20 తేదీలలో
స్టేజి మీద
జోరాబ్ మోడి, మెహతాబ్ గార్లను
చూపించెదరు
రేట్లు గమనించండి
రు 2-6-0, 1-3-0, 0-13-0, 1-14-0 లు మాత్రమే

ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యురెన్సు కంపెనీ, లి.
ఒరియొక్కసారి "ఓరియంటల్" ముందునడవగా మిగతావి తరువాత అనుసరించుచున్నవి
పానీయుల ఆక్రమణవల్ల మలయా, బర్మా పాలిసీ హోల్డర్ల పాలిసీలు కాలదోషము
పట్టినను బాకీపడిన ప్రీమియములకు వడ్డీ లెకుండ, మంచి ఆరోగ్యము నిరూపించుటకు
సజీవుపత్రము దాఖలుచేయకుండ, పాలిసీలను పునరుద్ధరించుటలో ఔదార్యము చూపిన
మొట్టమొదటి లైఫ్ ఆఫీసు "ఓరియంటల్"
★ ధారాళతయే మా ప్రజాదరణాభివృద్ధికి రహస్యము ★
1945 క్రొత్తవ్యాపారము దాదాపు. రు 25,38,00,000
ఫండ్సు . . . రు 40,00,00,000 పైగా
మా ప్రతిజీవిత భీమా అక్కరను తీర్చుటకు మావద్ద ఆకర్షణీయమైన స్కీములు కలవు
హెడ్డాఫీసు ఓరియంటల్ బిల్డింగ్సు, ఫోర్టు, బొంబాయి
బ్రాంచి ఆఫీసులు { ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి, జ టి మదరాసు
మెయిన్ రోడ్డు, విశాఖపట్టణము

శుభ్రపరచు
అన్నిపనులకు
శ్రేష్ఠమైన సబ్బు


మైసూరు సబ్బు
మురికి గుడ్డలను శుభ్రపరచును
గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరి,
బెంగుళూరు

ఇది మంట పెట్టు
తామరగా
మారునా?
జాంబక్ మీ చర్మ
వ్యాధులను మాన్పును.
దురద పెట్టుమచ్చలు, తదితర మచ్చలు తామరకు ప్రారంభదశ. అందుచేత మంటగా నుండిన అశ్రద్ధచేయక ప్రతిదినము జాంబక్ వాడుడు. జాంబక్ లోని మూలికల నూనెలు మీ రక్తనాళములలోనికి యింకి, బాధను పోగొట్టును. యెరుపుదనమును నివారించును. జాంబక్ విమక్రిముల రూపుమాపి, మచ్చ లేకుండా మాన్పును.
వీజంట్లు:—
మెసర్సు దాదా అండు కో,
పి టి. మద్రాసు.
ZAM-BUK
ఇందు జంతువుల క్రొవ్వు చేరలేదు.


బర్మాదేశీయుల నిత్యజీవితము పూర్వపద్ధతిలోకి వచ్చుకొంటి వారి పూర్వాచారములుకూడ తిరిగి ప్రారంభింపబడుచున్నవి. టీత్రాగుట ప్రతికుటుంబములో తప్పని ఒక అలవాటు
వివిధరకాల బ్రూక్ బాండ్ తేయాకు నాణాగా నుండుటలో పేర్గాంచినందున భారతదేశపు నలుదిశలలోవలె బంగాళ పెగోడాలుగల బర్మాలోకూడా జన ప్రియముగా నున్నది.
బ్రూక్ బాండ్
రెండాకులు ఒక మొగ్గ

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్,
11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి.
తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం. P. O.

ప్రధానాంధ్రకేంద్రములలో
అసమాన తెలుగు చిత్రము !



21-11-46 గురువారము ప్రారంభము

బెజవాడ : మారుతి
గుంటూరు : న్యూ బాంబే
తెనాలి : రత్నా
కాకినాడ : మినర్వా
రాజమండ్రి : కృష్ణా
నెల్లూరు : వినాయక్
కర్నూలు : రాజా
అనంతపురం : ఎక్సెల్సియర్.

చమ్రియా రిలీస్

D.D.D.

కురుపులకు

కురుపులు, వ్రణములు కొప్పులు, యెగ్జిమా, యేనుగగజ్జి మొదలైన చర్మవ్యాధుల బాధ డి. డి. డి. ప్రిస్క్రిప్షన్‌తో (D. D. D Prescription) అంతమొందింపుకొనవచ్చును. అద్భుతమైన యీ మందు ద్రవము చర్మములోపలికి చొచ్చుకొనిపోయి క్రిములను వెంటనే సంహరించి బాధను పోగొట్టును. పుండు లేవట్టి విషమక్రియము కాకుండ యిది కాపాడును. డి. డి. డి. ప్రిస్క్రిప్షన్ (D. D. D. Prescription) యింద్రజాలమువలె పనిచేయును. డి.డి.డి. ప్రిస్క్రిప్షన్ (D. D. D. Prescription) కెమిస్టుల వద్దను షాపులలోను దొరుకును. మీ మందుపీసాను యెల్లప్పుడు దగ్గర ఒకటి నుంచుకొనుడు.

ఏనుగగజ్జి
యెగ్జిమా
సమస్త
చర్మ
వ్యాధులను
ఈఅద్భుతమైన
ద్రవౌషధము
పోగొట్టును

డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

D.D.D. PRESCRIPTION

1947 క్యాలెండరు

వివిధరకాలలో జాతీయనాయకులు పనిచూచారం పోటోలతో రంగురంగుల 1947 క్యాలెండర్లను మేము సప్లయిచేయుదుము. ఒక డజను పూర్తి లాంపిల్ సెట్టు రు 3/8/- డబ్బుముందుగా పంపితే పోస్టేజిఖర్చు మేము భరించుదుము.

DEWAN BROTHERS
P. O. Box No: 1192, Bombay.

మేము రు. 1,000 నవాలుచేస్తాము

ఒక అద్భుత సృష్టి

WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాజికు. మెస్మరిజం చదరసహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవారెవరైనాసరే అతడు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరే, చేతికి చిక్కనిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమందుడు. మీరు ప్రేమ విషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో జయం పొందుతారు. కావలసినంత డబ్బునంపిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తొలిరాత్రే కనపెట్టండి. అరీదు రు. 1-15-0, 3 రు 5 లు 12 డజను రు 16 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజిఖర్చు రు 0-13-0 లు అధికం. 1 (2-69)

పనిచేయలేదని బుజువైతే అరీదు వాపసుచేస్తాం

MOHINI BHANDAR, P. B. No. 233,
(A. P. M.) LAHORE.

కడుపునొప్పియా ?

తిన్న ఆహారము పులుపుగా మారిన, కడుపులో వాయువుచేరిన, కడుపులో మంట, కడుపునొప్పి వాంతియగునట్లున్న, మరితర జీర్ణశక్తియొక్క ఆటంకములను నిర్మూలించుటలో అనేకమందికి 'మెప్లిన్ బ్రాండ్ స్టమక్ పౌడరు' వాడబడుట చూడ ఎంత నమ్మకమైనదో తెలియగలదు.

తరచొప్పుడు, మనస్సు కృంగుట, నిద్రవట్టకుండుట, గుండె దడదడ కొట్టుకొనుట, ఇవన్నియు కడుపులో తారుమారైన సంభవించును వీటికి ఈ పౌడరును తప్పకుండ ఉపయోగించవలెను.

పై నుదహరించిన వాటిలో దేనితోనైనను బాధపడుచుండిన, మెప్లిన్ బ్రాండ్ స్టమక్ పౌడరును నేడే కొని, సేవించి, బాధ ఎంత త్వరగా నివారణమగునో మీ స్వానుభవము వలన తెలుసుకొనుడు.

మెప్లిన్ బ్రాండ్ స్టమక్ పౌడరును తప్పమరేదీ కొనకుడు. దాని మీద "అలెక్. ఎ. మెప్లిన్" అను చేవ్రాయిండును.

మెప్లిన్ బ్రాండ్ స్టమక్ పౌడరును
ఉపయోగించుడు.

MACLEAN
Brand
Stomach
Powder
Alex. C. Maclean

1 సిగరెట్టు
ఒకటికి ఒక కానీ

Bears'
ELEPHANT
CIGARETTES

ఒకసారి వాడి
అవి యెంత
మంచివో
చూడుడు

THOMAS BEAR & SONS LONDON

5/29

ప్రతీకారము ప్రమాదభరితమని

ముస్లింలకుజిన్నా హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 11: అ. భా. ముస్లిలీగు అధ్యక్షుడు ఎమ్. ఎ జిన్నా ఈడి ప్రకటన విడుదలచేశాడు:—

"భారతదేశముయొక్క వివిధప్రాంతాలలోనూ జరుగుతున్న దుర్ఘటనలయొక్క బాధ్యతను ముస్లింలీగు మీదనూ ముసల్మానులమీదనూ వెయ్యడానికి దేశంలో అపరిమితమైన అసత్యప్రచారం జరుగుతున్నది. ముస్లింలీగుమీద ఈ విధంగా విపరీతమైన తప్పుడు ఆరోపణలు చెయ్యడం ఏమాత్రమూ సమర్థనీయం కాదు; ఈ ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధారమైనవి. ముస్లింలు దుస్సహమైన బాధలు అనుభవించారు, ఇప్పటికీ అనుభవిస్తున్నారు, అని నే నెరుగుదును. నేను పరుష్యమును తప్పకుండా ఖండిస్తాను. హిందూ అధికసంఖ్యాకవర్గం దేశముయొక్క వివిధప్రాంతాలలోనూ ముస్లిం అల్పసంఖ్యాకవర్గాన్ని దారుణంగా చిత్రవధచేస్తూ ఉన్నదని కాని ఈ బీహార్ దురంతాలు ఇతరత్రా జరిగిన అత్యాచారములన్నింటినీకూడా మించిపోయినవి. ఇంత దారుణమైన సంఘటన పూర్వమెన్నడు జరగలేదు.

ముసల్మానులను అనవసరంగా రెచ్చగొట్టి క్రోధం రగల్కొల్పుచున్నారనే సంగతి నేనెరుగుదును; అయినప్పటికీ, బీహార్లోనూ, భారతదేశముయొక్క ఇతర ప్రాంతాలలోనూ జరిగిన అత్యాచారములకు, అధికసంఖ్యాక రాష్ట్రాలలోని ముస్లింలు ప్రతీకారం జరుపకూడదని హెచ్చరించగోరుతున్నాను.

ప్రతీకారం జరపడం చాలా పొరపాటు; దీనివల్ల మనకు నైతికంగానూ రాజకీయంగానూ కూడా దారుణమైన ప్రమాదం వాటిల్లగలదు; మనము అప్పుడు శత్రువుల చేతుల్లో పట్టుబడిపోతాము. మీరు పాకిస్థాన్ సాధించాలనే సంకల్పం యథార్థంగా ఉన్నట్లయితే; బీహార్లో జరిగిన అమానవ కిరాతకచర్యలను మీరు అనుకరించకూడదు; ముస్లిం జాతియొక్క పరువు ప్రతిష్ఠలను మీరు కళంకితమొనర్చకుందురుగాక అని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

మనము నాగరకత, మనుష్యత్వము, నీతి నిజాయితీలు లేని తుచ్ఛులము కాకూడదు. గుండెలు దడదడతో దహించుకుపోతున్నప్పటికీ, ముస్లిం అధికసంఖ్యాక రాష్ట్రాలలోఉన్న అమాయక ప్రజలను అమానుషంగా చిత్రవధచేయడానికి మనము సమ్మతించకూడదు.

మనము సాహసవంతులమనీ, ఉదారులమనీ, విశ్వసనీయులమనీ మనము రాజకీయాలలో నిరూపించాలి. పాకిస్థాన్ ప్రాంతాలలో నివసిస్తున్న అల్పసంఖ్యాక వర్గములయొక్క ఆస్తిపాస్తులను మన మర్యాదలను ముస్లింప్రజల విషయంలో కంటె కూడా జాగ్రత్తగా కాపాడెబడగల పని మనము నిరూపించాలి. ముసల్మానులు కట్టుతప్పి, ప్రతీకారవాంఛలో పైన ఇస్లాం నుతము ప్రబోధించిన ఉన్నత నైతిక నియమములకునూ, ధర్మప్రవచనములకునూ నిద్రోహ మొనర్చినట్లయితే, మీరు పాకిస్థానుమీద మీకున్న అధికారమును కోల్పోవడమే కాకుండా అనంత రక్తపాతమునకునూ క్రౌర్య పరంపరకును దారితీసినవారౌతారు; దీనిఫలితంగా, స్వాతంత్ర్యదినం ముందుకుపోయి, మనము దాస్యవ్యాధిని మరింత పొడిగించుకున్నవారమౌతాము.

ముస్లిం అధికసంఖ్యాక రాష్ట్రాలు ఇంతవరకు ప్రశాంతంగా ఉన్నందుకు సంతోషిస్తున్నాను. బీహార్లోనూ ఇతరత్రా జరిగిన దురంతాలు తమ్ము ఎంత కదిల్చివేసినప్పటికీ, అధికసంఖ్యాక రాష్ట్రాలలోని ముస్లింలలో నిగ్రహము విడిచి ప్రతీకారమునకు ఒడిగట్టరని ఆశిస్తున్నాను. కాబట్టి, ముసల్మానులు తాము అధికసంఖ్యాకంగా ఉన్న ప్రదేశాలలోని ముస్లిమేతరుల నందరిని కాయకష్టుబాకాపాడి అల్పసంఖ్యాక వర్గములకు సంపూర్ణమైన విశ్వాసమును నిర్భయమును కల్పించుటకు స్వవిధముల కృషిచేయవలెనని నేను హృదయపూర్వకముగా విజ్ఞాపన చేస్తున్నాను. అల్పసంఖ్యాక రాష్ట్రాలలోని ముస్లింలకు కలిగిన భయంకర ప్రాణనష్టమును, కడగండ్లు మమ్ము శాపజాలవు. పాకిస్థాన్ మీద మనకు హక్కు ఉన్నదని ఈ త్యాగములు రుజువు కాగలదు. ప్రాణములు కోల్పోయినవారు, ఆస్తిపాస్తులు నష్టపడినవారు, గాయపడినవారూ, తాము పాకిస్థాన్ సాధన కోసమూ స్వాతంత్ర్య సిద్ధికోసమునూ యథాశక్తిగా త్యాగము చేసి తోడ్పడితిమని ఊరడిల్లవచ్చును.

మద్రాసు రేడియో

మద్రాసు రేడియోయందు 14 వ తేదీ రాత్రి 7-30 గం. శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారు "స్త్రీయుకవిత" చదివి వినిపింతురు.

మోటారు పనివారల సభ

మంత్రుల హెచ్చరిక

మెమోరియలు హాలులో సోమవారం నాడు చున్నాప్పా మోటారు పనివారల సభ ఆర్ వెంకటరామన్‌గారి అధ్యక్షతను జరిగెను. 40 మోటారుపనివార్ల సంఘాల ప్రతినిధులు 57 గురు హాజరయ్యిరి. ఆర్ రాఘవమీనన్‌గారు, మంత్రి సభా ప్రారంభోత్సవం జరిపిరి.

మోటారు ట్రాన్స్‌పోర్టుశాఖా మంత్రి రాఘవమీనన్‌గారు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ రాజధానిలోని మోటారు సర్వీసులన్నీ ప్రభుత్వపరం చేసికొని నడిపించేందుకు నిర్ణయించామనీ, దానికి ప్రాతిపదికక్రింద వెంటనే పట్నంలో 30 బస్సులు నడిపించనున్నామనీ అన్నారు. తత్విధంగా మోటారు ట్రాన్స్‌పోర్టు దేశీయంచేసే కార్యక్రమం రెండుతేక మూడు సంవత్సరాలలో పూర్తిచేస్తామన్నారు. సర్వీసులన్నీ ప్రభుత్వవారే తీసికొన్నప్పుడు, పనివారలకు తగిన వేతనములు యితర సౌకర్యములూ సక్రమమైన పద్ధతులతో ఏర్పాటుచేయబడగలవు అన్నారు.

తర్వాత శ్రీ వి. వి. గిరిగారు మద్రాసు రాష్ట్ర మోటారు పనివారల యూనియన్ తరఫున యూనియన్ ఫెడరేషను ప్రారంభోత్సవంచేస్తూ, మద్రాసు ప్రభుత్వం వెంటనే మోటారు ట్రాన్స్‌పోర్టేగాక యితర ముఖ్య పరిశ్రమలన్నిటినీ కూడా ప్రభుత్వం ఆక్రమించేయడానికి పూనుకున్నదని అన్నారు. మోటారు కార్మికులతోపాటు ఉంటే యీ పరిశ్రమను ఒక్క సంవత్సరములోనే ప్రభుత్వం వశపర్చుకోవచ్చును. "ఈ సందర్భంలో ప్రస్తుతము మోటారు సర్వీసులను నడిపిస్తున్న యజమానులకు ఒక హెచ్చరిక చేస్తున్నాను. కొద్ది రోజుల్లో ప్రభుత్వం మోటారుసర్వీసులను ఏలాగూ తీసుకుంటుంది కదా ఈలోగా మనం పనివార్లను ఏ విధంగా బాధలు పెట్టినా అక్రమంగా వర్తించినా ఫరవాలేదని కొందరు యజమానులు తలుస్తూ ఆ ప్రకారం అక్రమంగా ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తోంది. వారు కనుక తమ ప్రవర్తన మార్చుకోకపోయినట్లయితే ప్రభుత్వం ప్రప్రథమంగా వారి సర్వీసులనే తనవశం చేసుకుంటుంది. కనుక బస్సుసర్వీసుల యజమాను లివిషయం గుర్తించాలి" అని హెచ్చరిస్తున్నాను. మోటారు కార్మికులకూడా తాము కేవలము పనివాండ్రమనే గాక యీదేశపు పౌరులమనీ పరిపాలనలోనూ, ముఖ్యంగా పరిశ్రమాభివృద్ధిలోనూ భాగస్వాములమనీ కూడా భావించి పనిచేయాలి అని గిరిగారు హెచ్చరించారు.

ఏలూరు మోటారు పనివార్ల కష్టాలు

మంత్రి గిరిగారి అభయం

మద్రాసు, నవంబరు 12: ఏలూరు మోటారు పనివారల యూనియన్ తరఫున శ్రీ మంగమంపల్లి చంద్రశేఖర్‌గారి రోజున కార్మిక శాఖామంత్రి గిరిగారిని సందర్శించి, ఏలూరు మోటారు పనివారల కష్టాలు తెలుపుతూ పనివారలకూ, బస్సు సర్వీసు యజమానులకూ గత ఆగస్టునెలలో జరిగిన ఒడంబడికను యజమానులు భగ్నంచేసి, ఆ ఒడంబడిక ప్రకారం యివ్వవలసిన వేతనాలు, సెలవులు బేటాలు యివ్వనిరాకరిస్తున్నారనీ, అక్రమంగా పనివారిని డిస్మిసు, సస్పెన్షనులు మొదలైనవి చేస్తున్నారనీ విన్నవించారు.

మంత్రిగారు అన్ని విషయాలూ సానుభూతితో విని, ఈ విషయమై వెంటనే ప్రభుత్వం తనవర్యతీసికుంటుందనీ, అవసరమైతే అడ్జుడికేషన్ ఉత్తరువులు వేస్తామనీ, పనివారు శాంతంగా ఉండవలసినదనీ తెలిపారు.

సభా తీర్మానాలలో కనీస వేతన చట్టము మోటారు పనివారలకు వర్తించునట్లు చేయాలనీ, పనివారి సౌకర్యాలు ఎక్కువచేయాలనియు, ఘడేమనవారు డ్రైవర్లు మెకానిక్కులను తయారుచేయుటకు ధనసహాయం చేయాలని ప్రభుత్వం వారిని కోరుచును తీర్మానించబడెను.

భారత కన్యా విద్యాలయం

శ్రీ యామనీ పూర్ణ తిలకమ్మగారు తాంబరంలో స్థాపించిన భారత కన్యా విద్యాలయము తిరిగి నడుస్తున్నదనీ, ఈ విద్యాలయములో సంగీతమూ, చిన్నబాలికలకు హిందీకూడా బోధిస్తారనీ, రాటాలూ, తకిలీలా నూలుకొంటుకు కష్టముగా ఉన్నదనీ వ్యవస్థాపకులు వ్రాస్తున్నారు. ఈ విద్యాలయము తాంబరం రైలు స్టేషనుకు పడమట 5 ఫర్లాంగులలో ముడిచేరి రోడ్డుమీద ఒక కొండపక్క విశాల ప్రదేశంలో ఉన్నది.

చదరంగం పోటీలు

చున్నపురి ఆంధ్రమహాభారత్మంస్థారక చదరంగం పోటీలు డిశెంబరు 1 వ తేదీ నుండి సభాయందిరమున జరుగును. పోటీ చేయదలచినవారు నవంబరు 23 లోగా చేరాలని ప్రచురణశాఖాధికారి తెల్పుచున్నారు.

అశోకా అమ్లా హెయిర్ ఆయిల్

Lovely long hair

ఆమ్లములవల్లను - ఓషధులవల్లను ఉత్తమముగా తయారైనది. గుణము పరిమళము రెండునుగల తైలము - ఉపయోగించి చూడుడు.

VIJAYA CHEMICAL & TOILET WORKS
21 & 22 Suriyanarayana Chetty St,
Royapuram, Madras.

ఐ.ఎస్.ఆర్. సంపత్ అండ్ కో

303, తంబుచెట్టి వీధి,
జి. టి. మద్రాసు.

Tel:— "Beloved."

హెడ్డాఫీసు:—249, నాగ్ దేవిస్ట్రీట్,
బొంబాయి. 3.

ఫోన్: 21665. "Tel: Sampathco"

రైస్ పాల్లర్లు, పిండిమరలు, రోటరీ నూనెమరలు, ఫిల్టర్ ప్రెస్ మరియు వీటి కన్నిటికి విడిభాగములు అమ్మువ్యాపారస్థులం. మేము బెల్టింగులు, ఆస్బెస్టాస్ షీట్లు, పగ్గములు, మరియు శ్రేష్ఠమైన ముడి ఐరన్ స్లీపర్ పుల్లీలు, పాస్టర్‌ప్లింగులు, సెంట్రిఫ్యూగల్ పంపులు యింకా యితర మెషినరీ భాగాలుకూడ సరఫరా చేయదుము.

అతను స్కూలుకు వెళ్లినాడు. అక్కడనుంది ఏమి తెస్తాడో? విజ్ఞానము. క్రొత్తపద్ధతులు — బహుశా ఏఅంటు వ్యాధులు వ్యాపింపచేసే క్రిములనో తెస్తాడు; తాను నేర్పిన పద్ధతుల వలన తన కుమార్తు సురక్షితముగా వుండునట్లుచేసి వాని తల్లి వానిని స్కూలుకు పంపుతుంది — అన్నిటికీ ముఖ్యమైనదేమంటే, ఎంత బలవంతుడైన పిల్లవాడైనప్పటికి క్రిములవలని వ్యాధిగ్రస్తుడగుటకు కారణమైనటువంటి "మురికివలని అపాయము" నుండి రక్షించే లైఫ్ బాయి సబ్బును ప్రతిదినమూ వాడటమే

లైఫ్‌బాయ్ యంచి సబ్బుల్లోకి ఉత్తమమైనది
ఇది యంచి అలవాటు



LEVER BROTHERS (INDIA) LIMITED

GOVERNMENT OF INDIA

DISPOSALS

(SECTION CPM OF 3rd CATALOGUE)

Following types of stores are available for sale

Hand Tools: Eyed tools including agricultural implements, etc; All other types.

Machine Tools: Lathes; Drilling, shaping, slotting, planing and milling machines; Grinders; etc.

Engineering Workshop and Constructional Machinery and Plants: Air compressors and machinery driven by compressed air accessories; Workshop machinery and accessories; Lifting and transport machinery and accessories (cranes, travelling cranes, etc.); Electrical welding machinery and accessories; Gas welding and cutting machinery and accessories.

Engines: Internal combustion engines, other than M.T. Aero and large marine engines; Accessories other than electric equipment.

Other Plant and Machinery: Road making machinery—Earth shifting, grading and surfacing machinery (Bulldozers etc) asphalting and surface treating machinery; tar sprayers (tar boilers, spreaders, etc.), stone crushers concrete mixers, premixed surfacing-mixers etc, Air compressors etc.; Agricultural; Refrigerating Heating, Light (non-electric); Pumping machinery—waterworks, Special industry machinery

Bridges and Heavy Constructional Materials.

Structural Steel Works

Survey and Optical Instruments Watches, clocks and other time devices, Compasses, Drawing instruments.

Buildings: Sheds—timber, etc, Hangars, etc.

Factories and Industrial Units

Installations.

Full details giving description and condition of stores, quantity, location etc and the method of tendering are contained in Section CPM of the Third Catalogue which is available at Rs. 3/- on or about 15th November, 1946, from the addresses given below

A. Regional Commissioner (Disposals) at
BOMBAY - Mercantile Chambers, Graham Road, Ballard Estate.
CALCUTTA - 6, Esplanade East.
LAHORE - G. P. O. Square, The Mall.
CAWNPORE - 15/159, Civil Lines.

B. Dy. Regional Commissioner (Disposals) at
KARACHI - Variuwa Building McLeod Road
MADRAS - United India Life Building Esplanade

C. All important Chambers of Commerce and Trade Associations

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order

NOTE: Watch for further announcement regarding Section CPM of Fourth Catalogue which will contain a further list of stores available for disposal

ISSUED BY THE DIRECTORATE GENERAL OF DISPOSALS, DEPARTMENT OF INDUSTRIES & SUPPLIES, NEW DELHI

AC 157

అనేకసంవత్సరాలుగా భారతవారి మణులకు విశ్వసనీయంగా సేవ చేసి లోధ్ర పూర్తిగా ఆధార పడదగిన గర్భాశయౌషధమనే ప్రతిష్ఠ నార్జించి స్థిర పరచుకొన్నది

లోధ్రను వాడితే మంచి ఆరోగ్యమూ బలమూచేకూరుతవి

కేసరికుటీరము, లిమిటెడ్,
మద్రాసు 14.
ఒరిస్సా, నైజామ్ డొమినియన్సు, ఆంధ్రజిల్లాలు
తమిళనాడులకు ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు,
బరంపురం, సికింద్రాబాద—బెజవాడ—మధుర

కావలెను

చౌకరకపు సిగరెట్లు, నిప్పుపెట్టెలు, సబ్బులు, తలనూనెలకు ఏజెంట్లు కావలెను మచ్చులకు, మార్కులకు, 1947-వ సంవత్సరపు ఉచితక్యాలెండరుకు వ్రాయుడు
FEDERAL INDUSTRIES,
No 330, Lahore 8 (2-70)



MEMORY OF Quality STAYS LONG AFTER PRICE IS FORGOTTEN

బ్లడ్‌విటా: నీరసించి బలహీనపరచు వ్యాధులకన్నిటికి నుపయోగపడును మన భారతప్రజలలో నూటికి 70మంది దైనందిన కృత్యములను చేయుచున్నప్పటికి నిజముగా ఆరోగ్యముచెడి, అన్నివిధములైన అంటువ్యాధులు, అస్థిసంబంధమైన వ్యాధులకు లోనగుచున్నారని వైద్యశాస్త్రప్రవీణులు అభిప్రాయపడుచున్నారు భారత ప్రజానీకములో సామాన్యముగా నున్న వ్యాధులు, క్షయ, మలేరియా, కామెర, జ్వరము, ప్రేగులు సంబంధమైనవ్యాధులు, పాలిపోవుట, జీవశక్తిలోపించుట మున్నగునవియై యున్నవి

బ్లడ్‌విటా స్థిదీనియందు సమపాళ్లలో ఆటమిక్, ఖనిజద్రవ్యములు, నిరూపితమైన వైద్యగుణము గల అమూల్యములగు దేశీయ ఓషధులు చేరియున్నవి

బ్లడ్‌విటా అనగా చేతనత్వము, జవసత్వములు, మంచి ఆరోగ్యము ఏ వయసులోనైనా, స్త్రీపురుషులు, అన్నిరుతువులలో, వ్యాధులు, అంటువ్యాధులను నిరోధించు శక్తిగలిగియుండుట యని గ్రహింపవలెను. కోరినవారికి వివరములుగల కేటలాగు, డాక్టరు కరపత్రములు పంపబడును.

BLOOD-VITA
Antiseptic Herbal Balm
MEDICAL RESEARCH LABORATORY
P.28, CENTRAL AVENUE, CALCUTTA.

డిస్ట్రిబ్యూటర్లు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (మద్రాసు) లిమిటెడ్, 80, శెంబుదాస్ వీధి, మద్రాసు.

ఈశ్వర్స్
రత్నపురుషలేహ్యం
ఆంధ్రదేశమందు ప్రశస్తికెక్కినది. అన్నిచోట్లదొరకును.
ఈశ్వర ఫార్మసీ—రాజమండ్రి



గమ్ డిప్డ్ టైర్లు
మాత్రమే
పట్టుపట్టి, సంపాదించుము.
ఎందువల్ల నంటే...

★ ఎక్కువ మైళ్లు నడచును
★ నిరపాయమైన ప్రయాణము
★ అనాయాసమై ఇబ్బందిపెట్టని త్రయివింగు

Firestone
వయర్ స్టన్ బాక్టీ గండిప్డ్ టైరు



కేంద్రశాసనసభ

కంట్రోల్సు బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 12 కొన్ని వస్తువుల, ఉత్పత్తి పరిధిగా, పంపిణీల విషయమై, ఒక పరిమితకాలంవరకూ, ప్రభుత్వ కంట్రోలు విధానాన్ని పాడిగించడం అవసరం అని తాత్కాలిక భారతజాతీయ ప్రభుత్వసభ్యుడు జాన్ మత్తై ప్రవేశపెట్టిన బిల్లు నేడు కేంద్రశాసనసభలో ఆమోదింపబడింది

ఆర్థికశాఖాసభ్యుడు లియాఖత్ ఆలీఖాన్, కేంద్రశాసనసభలో ఒక బిల్లును ప్రవేశపెడుతూ, యీ బిల్లును సెలెక్టుకమిటీ పరిశీలనకు నివేదించాలని అన్నాడు విదేశీయమారకంలో జరిగే లావాదేవీల విషయంలో భారత ప్రభుత్వపు ద్రవ్యమొత్తాల చెల్లింపును కొంతవరకు పరిమితం చేయాలని ఈ బిల్లులో సూచించబడింది తన బిల్లును ప్రతిపాదిస్తూ ఆర్థికశాఖాసభ్యుడు బిల్లు ఉద్దేశ్యాలను యిలా వివరించాడు

"విదేశీయ మారకం, వ్యాపారం, వాటికి సంబంధించిన డబ్బు చెల్లింపు, పీటిని ఒక సక్రమపథంలో నడపడానికే యీ బిల్లు ఉద్దేశింపబడింది ఇంతవరకూ, ఇది ఇండియారక్షణచట్టంలోని నిబంధనల ననుసరించే జరుగుతున్నది. ఈ ఇండియా రక్షణచట్టం 1947 మార్చిలో అంతమౌతుంది కాబట్టి, ఈ విదేశీయమారకపు వ్యాపారంపై కంట్రోలు యిక ముందుగూడా పాడిగింపదలిస్తే, ఈ విషయమై ఒకనిర్దిష్టమైన శాసనం అవసరం ప్రభుత్వంగూడా జాగ్రత్తగా ఆలోచించి, ఈ విదేశీయ మారకపు వ్యాపారంపై కంట్రోలు అవసరమని అభిప్రాయపడింది. మన విదేశీయ మారకపు ఆధారాలను సక్రమంగా వినియోగించుకొని పారిశ్రామికంగా భారతదేశాన్ని అభివృద్ధి పర్చడానికి ఈకంట్రోలు విధానం అవసరం. ఇంతేగాకుండా, అంతర్జాతీయ ద్రవ్యనిధిలో, భారతదేశానికిగూడ సభ్యత్వం ఉండటంచేత భారతదేశపు విదేశీయ మారకపుస్థితిని బలపర్చి క్రమమైన మారకపు రేర్పాట్లను చేయడం ఎంతైనా అవసరం. భారతీయ ఆర్థిక జీవితంలో ప్రధాన విషయాలుగా పరిణింపబడే, విదేశీయమారకాన్ని విదేశీయ ద్రవ్యాన్ని కంట్రోలుచేయడం ముఖ్యాంశాలు. కాబట్టి ఈ విషయాలను గమనించి, నేను ప్రతిపాదిస్తున్న ఈ బిలును సభవారు ఆమోదిస్తారని నేనాశిస్తున్నాను

లియాఖత్ ఆలీఖాన్ ప్రవేశపెట్టిన బిల్లును బలపరుస్తూ మనుసుబేదారు యిలా మాట్లాడాడు.

ఇక ముందునుంచి భారతదేశం తన ఆర్థిక వ్యవహారాలను, యికపరలోపలే లండన్‌నగరంనుంచి గాక స్వస్థానంనుంచే మామకొనగలదనే దానికి యీబిల్లు ఒక చిహ్నంగావుంది. భారతదేశానికి సరియైన ఆర్థిక విధానాన్ని ఏర్పాటుచేయటకు యీ బిల్లు తోడ్పడదగిలగుటచే దేశానికి యీబిలు చాలా అవసరం. ఈబిల్లు ద్వారా లభించిన అధికారాలను రిజర్వ్ బ్యాంకే చలాయిస్తుంది. గనుక యీరిజర్వ్ బ్యాంకును జాతీయం చేయడం ముఖ్యం.

ఈ బిల్లులో కొన్ని లోపాలున్నాయి అని తొలగించబడాలి. ఉదాహరణకు, యితరులు ప్రైవేటుగా బంగారు వ్యాపారం చేయడాన్ని ఈబిల్లు నిరోధిస్తోంది. ఇది ముఖ్యమైన లోపం. ఎందుచేతనంటే, దీనివల్ల, ఏ ఆశయాలతో బిల్లు ప్రవేశపెట్టబడిందో ఆ ఆశయాలకు గొప్ప దెబ్బ తగులడమే గాకుండా అటు, ఆర్థికశాఖాసభ్యునికి, యిటు, రిజర్వ్‌బ్యాంకుకు తలనొప్పి కలిగించడం తప్పదు. భారత ఆర్థిక విధానంలో అంతర్భాగమైయుండి, స్వదేశ సంస్థానాలలో ఉన్న ప్రాంతాలనుగూడా యీ బిల్లు క్రిందికి తీసుకొనిరావడానికి ప్రయత్నం చేయాలి. యూరపియన్ సభ్యుల తరఫున మిస్టర్ టైసన్ మాట్లాడుతూ, ఈబిల్లు విదేశీయ మారకపువ్యాపారంపై, ప్రభుత్వానికి, రిజర్వ్‌బ్యాంకుకు, అంతులేని అధికారాలిస్తోందనీ, ఈ బిల్లులో నిర్వచింపబడ్డ ప్రకారం ప్రతిఅధికారాన్ని యథాతథంగ అమలుజరిపితే, భారతీయ ఆర్థికస్థితి సంతుబడుతుందనీ, విమర్శించాడు. కాని ఇది తాత్కాలికమైన ఎమర్జెన్సీ విధానమవుటచే మొత్తంమీద ఈబిల్లును తాను బలపరస్తున్నానని, ఈ బిల్లులోని అన్ని అధికారాలు, ప్రజల ఆర్థికజీవితంతో సన్నిహిత సంబంధం కలిగివున్న రిజర్వ్ బ్యాంకుకే యివ్వడం సముచితమని, ప్రభుత్వశాఖకు యివ్వడం తగదని టైసన్ అన్నాడు.

ఆచార్యరంగా యీబిల్లును బలపరస్తూ దాదాపు అన్ని యూరోపియన్ దేశాలలోనూ టైసన్ దేశంలోగూడా ఈకంట్రోలు పద్ధతి అమలులో వుందనీ, అందుచే యిలాంటి విధానం భారతదేశంలో వుండడంగూడా అనుచితంగాదని అన్నాడు. ఈవిదేశమారకాల్లో, వివిధదేశాలతో, స్వేచ్ఛావర్తకపు ఫలితంగా మనం గణనీయంగా నష్టపోతున్నాం. అనిరంగాఅన్నాడు. లీగు సభ్యుడు జయ ఉల్లిక్ మాట్లాడుతూ, యిలా అన్నాడు "యుద్ధానికి పూర్వం, కొంతమంది ప్రపంచంలోని వివిధ దేశాలలో తమ డబ్బు దాచుకొని, ఈ డబ్బును ఒక దేశంనుండి మరొక దేశానికి మార్చుతూ, ఆయాదేశాల ద్రవ్య చలామణి పరిస్థితిని తారుమారు చేశారు మనదేశంలోగూడా యిలాంటిది జరగడానికి అవకాశం లేక పోలేదు కాబట్టి ఈ విదేశీయ జాడాన్ని మనం అరికట్టకపోతే మన ఆర్థిక విధానం దెబ్బతింటుంది. అందుచే యిలాంటి బిల్లు చాలా అవసరం ఈబిల్లులో చాలా లోపాలున్నాయి సెలెక్టుకమిటీ యీ విషయాన్ని ఆలోచిస్తుందను కొంటాను"

తనబిల్లును శాసనసభలో ఏకగ్రీవామోదం లభించినందుకు సంతోషిస్తూ లియాఖత్ యిలా ప్రసంగించాడు

"ఈ బిల్లులో సూచింపబడ్డ అధికారాలను గురించి టైసన్ భయపడుతున్నాడో ఈఅధికారాలు వీలైనంతతక్కువగా అవసరాన్ని బట్టి ఉపయోగింపబడతాయి ప్రభుత్వంగూడా తనకున్న అధికారాలను అవసరమైనప్పుడే వినియోగిస్తుంది మొదటిది అంతర్జాతీయ ద్రవ్యనిధిలో భారతదేశానికి సభ్యత్వ ముండుటచే, ప్రభుత్వంతనబాధ్యతలనునిర్వహించవలసి ఉంటుంది. రెండవది భారతదేశ ఆర్థికవాక్కులను ప్రభుత్వం కాపాడవలసిన బాధ్యత మరింత ఎక్కువైంది. కాబట్టి యీ రెండు విషయాలకు సంబంధించినంతవరకే ప్రభుత్వం తన అధికారాలను ఛలాయిస్తుంది ఆర్థికంగా యితర దేశాలతో సంబంధం లేకుండా ఉండాలని భారతదేశం కోరటంలేదు అంతర్జాతీయ ద్రవ్యనిధిలోను, బ్యాంకులోను, సభ్యత్వం భారతదేశం కలిగి ఉండడంచేత ప్రపంచ ఆర్థిక పునర్నిర్మాణ కృషిలో భారతదేశం సంపూర్ణంగా సహకరిస్తుందన్న విషయం స్పష్టంగా బుజువైంది. ఏ దేశంపైనా ఆర్థికంగా దురాక్రమణ జరిపి పెత్తనం ఛలాయించాలని భారతదేశానికిలేదు. కాని, భారతదేశం తన ఆర్థిక సుస్థిరతకు ఏవైనా విధానాలు అవలంబిస్తే అవిగూడా ఆర్థిక దురాక్రమణ చర్యలేనని అభిప్రాయపడితే నేనేమీ చేయలేను. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలమూ, అలాంటి విధానం అవలంబించబడడం దుస్తరం. మన మనుసరించే విధానం యితర దేశాలను దోపిడిచేయడానికి కాదు. దోపిడి విధానం నుంచి మనల్ని మనం రక్షించుకోడానికే మను సుబేదారు సూచనలను జాగ్రత్తగా పరిశీలిస్తానని ఆర్థికశాఖాసభ్యుడు హామీ యిచ్చాడు.

ఢిల్లీ స్పెషల్ పోలీసు బిల్లు

తరువాత, కేంద్రశాసనసభలో, హోంశాఖా సభ్యుడు సర్దార్ పటేల్ ప్రవేశపెట్టిన ఢిల్లీ స్పెషల్ పోలీసు బిల్లు చర్చకు వచ్చింది. 1943 రక్షణచట్టము ననుసరించి స్థాపించబడ్డ ఢిల్లీ స్పెషల్ పోలీసు దళాన్ని యికముందుగూడ ఉంచి, కేంద్ర ప్రభుత్వ శాఖలలో లంచగొండితనాన్ని దర్యాప్తు చేయడానికి వినియోగించాలని యీ బిల్లులో ఉద్దేశింపబడింది.

ఒక్క సింధు రాష్ట్రం తప్ప మిగతా అన్ని రాష్ట్రాలు ఈ బిల్లుకు తమ ఆమోదం తెల్పాయనీ యీరాష్ట్రంగూడా యీ బిల్లు ప్రయోజనాన్ని కొద్దికాలంలో పొందగలదని శాసిస్తున్నాట్లు సర్దార్ జీ అన్నాడు.

ఈ దళంలో 64 గురు ఉద్యోగులు, 205 పోలీసులు, ఐదుగురు సలహాదార్లు ఉన్నారు. ఇంతవరకు 1,020 నేరాలను పట్టుకొని 636 గురిని విచారణకుపంపింది. అందులో 363 గురికి శిక్షలుపడ్డాయి. 99 మందిపై నేరాలు యింకా విచారింపబడుతున్నాయని, యీ దళంపై యింతవరకు 20 లక్షలు వ్యయంచేయబడ్డప్పటికి, యీ వ్యవయం లో బాదాపు 6, 7 లక్షల రూపాయిలు జరిమానాల రూపంగా ప్రభుత్వానికిలభించిందని, దాదాపు 2 కోట్లరూపాయల విలువకు సంబంధించిన నేరాలను, ఈదళం పట్టుకోగలిగిందని తెలియజేయబడింది.

ఈ బిల్లును అనంతశయనం అయ్యంగారు బలపరుస్తూ ఒక ఉన్నత న్యాయశాఖాధికారిని యీదళ నిర్వాహకుడుగా నియమిస్తే బాగుంటుందని సూచించారు.

ఎం. ఎ. ఆర్. సిద్దికీ యీ బిల్లును తీవ్రంగా ప్రతిఘటించాడు.

సిద్దికీవిమర్శకు సమాధానం చెబుతూ, ఈ బిల్లు క్రొత్తగా సృష్టించిందేదీ లేదని, పాత పద్ధతిని కొనసాగించడానికే యిది ఉద్దేశింపబడిందనీ, లంచగొండితనం నిర్మూలించడానికి ఉపయోగపడగలదని సర్దార్ పటేల్ అన్నాడు. ఈబిల్లు చాలా క్రూరమైందని సిద్దికీ అన్నాడు. క్రూరమైంది యీ బిల్లుకాదు. యుద్ధకాలంలో, సంభవించిన పరిస్థితులను స్వప్రయోజనానికి వినియోగించుకొని చట్టవిరుద్ధంగా ప్రజలను పీడించుకు తిని న్యాయాన్యాయాలను మరచి ధనాన్ని ఆర్జించిన వారిది. ఈబిల్లు వల్ల ప్రజలకు కొంత సహాయం లభిస్తుంది. ఇంతకన్న వేరు మార్గం లేదు.

తరువాత రక్షణశాఖా కార్యదర్శి బిల్లు శాసన సభలో చర్చకు వచ్చింది. ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న భూములకు సంబంధించిన కొన్ని ప్రత్యేక అధికారాలను యికముందుగూడా పొడిగించాలని బిల్లు ఉద్దేశ్యం.

ఈ బిల్లును సెలెక్టు కమిటీకి నివేదించాలని యూరోపియన్ వర్గానికి చెందిన లాసన్ ఒక సవరణ ప్రతిపాదించాడు. లాసన్ ప్రతిపాదనను కోయాజీ జహాంగీర్ బలపర్చాడు.

[బుధవారం సమగ్ర వివరాలు వేరొక చోట ప్రచురింపబడినవి]

అంతర్జాతీయ బాంక్

భారతదేశ సభ్యత్వము

న్యూఢిల్లీ, నవంబరు 12 భారత దేశ శాఖవృద్ధి లోసమున్ను పునర్నిర్మాణము లోసమున్ను ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ అండ్ ఇంటర్నేషనల్ బాంకులో భారతదేశమునకు సభ్యత్వము ఉండవలెనని ఆర్థికశాఖా కార్యదర్శి సర్ సిరిల్ జోస్న్ స్టేటుకౌన్సిల్‌లో ప్రతిపాదించినాడు కౌన్సిల్ వారు కొంచమునేపు ఈవిషయము చర్చించి ప్రతిపాదనను అంగీకరించినారు ఈచర్చలో యం యస్ దళాలు, పండిత కుంజ్రూ, సర్ రామునిమానక్, తిరుమల రావు పాల్గొన్నారు భారతదేశము ప్రత్యేకముగా ఉండడానికి వీలులేదనిన్నీ ఇటువంటి అంతర్జాతీయ సంస్థలలో పాల్గొనవలెననీ దళాల్ ప్రసంగించాడు భారతదేశము ఈసంస్థలో చేరడము అవసరమని చెబుతూ రష్యాఎందుకు యీసంస్థలో చేరదలచుకోలేదో వివరించవలసిందని కుంజ్రూ పండితుడుకోరినాడు. భారతదేశపుచార్లింగ్ నిలవలవిషయమున్నీ వెంటనే పరిష్కారము చేయవలసింది అనన్నీ అందుకు ఏమి ఏర్పాట్లు జరిగింది తెలియజేయవలెనని పండిత కుంజ్రూ కోరినాడు.

ఆర్థిక కార్యదర్శి సర్ సిరిల్ జోస్న్ ఈవిధముగా ప్రసంగించాడు. ప్రపంచములోఉన్న స్వతంత్ర రాజ్యాలతో సరిసమాన హోదాలో ఉండేటందుకుఈఅంతర్జాతీయ సంస్థలో భారతదేశము చేరడము చాలా ముఖ్యము ఈసంస్థలో పాల్గొనడం వల్ల భారతదేశ ఆర్థిక సర్వాధికారానికొంతనష్టము కలుగుతుంది. కాని అన్ని రకాల సహకారమున్నూ స్వాతంత్ర్యాన్ని పరిమితముగా నిరోధించడమే అవుతుంది. రష్యాఎందుకు ఈసంస్థలో చేరలేదో తెలియదు. అందువల్ల భారతదేశము చేరవసరములేదు అనడానికి వీలులేదు. స్టర్లింగు నిలవల పరిష్కారానికి ఉభయప్రభుత్వాల వారున్నూ ప్రయత్నము చేస్తున్నారు.

ప్రతిపాదనను ఓటుకుపెట్ట నవసరములేకుండా అంగీకరించినారు.

ఎ. సి. కాలేజిపునఃప్రారంభం

ప్రిన్సిపాలుతో రంగా, కలెక్టర్ల సంప్రదింపు

గుంటూరు, నవంబరు 12: ఎన్. జి. రంగాగారూ, ఈ జిల్లాకలెక్టరూ ఎ. సి. కాలేజి ప్రిన్సిపాలు సైళ్ళగారిని కలుసుకొని మాట్లాడారు. ఆపైన విద్యార్థులను కలుసుకొని విద్యార్థులందరూ కాలేజికి వెళ్ళవలసిందని వారికోరికలన్నీ 14 వ నేదీన నెరవేరుతాయనీ, చెప్పారు. 8 వ నేదీన నిరశనదీక్షపూనిన విద్యార్థులను దీక్ష విరమించమని కోరారు. కాలేజి ఇన్చార్జి తెరిచారు. విద్యార్థులు అందరూ కాలేజికి వెళ్లారు.

నిరశనదీక్ష పూనిన ఇద్దరు విద్యార్థులలో ఒక్కరు మానివేసారు. ఇంకొకరు మానవచ్చును.

ఇంటర్‌నేషనల్ కో ఆపరేటర్సు డే

రాజమండ్రి, నవంబర్ 8: ఆంధ్రదేశపు ఆపరేటివు యూనియన్ వారి యాజమాన్యమున ఇంటర్ నేషనల్ కో ఆపరేటర్సుడే, గతవారంలో శ్రీ రాళ్లభండి సుబ్బారావుగారి అధ్యక్షతక్రింద జరిగెను.

శ్రీ దాసు దామోదరరావుగారు సహకార పతాకమును ఎగరవేశారు. శ్రీయుతులగు మారిన నరసన్న, సుంకర కృష్ణస్వామి, డి. సుందరంగార్లు అఖిలభారతకో ఆపరేటివు యూనియన్ వారు పంపిన తీర్మానముపై ఉపన్యసించిరి.

తీర్మానము ఆమోదింపబడిన పిమ్మట రామదాసు కో ఆపరేటివు ట్రయినింగు స్కూలు ఇన్‌స్టిట్యూట్సు విద్యార్థులు తెలుగు ఫార్సును ప్రదర్శించిరి.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెసు

గుంటూరు, నవంబరు 4: ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెసు కార్యదర్శి ఎ. యస్. ఆర్. కృష్ణ ఇట్లా ప్రకటించుచున్నారు: ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెసు కార్యాలయము గుంటూరులో స్థాపించాము. సభ్యత్వ పుస్తకములకుగాని ఉత్తర ప్రత్యుత్తరములుగాని ఎ. యస్. ఆర్. కృష్ణ రాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెసు కార్యాలయము, అరండల్ పేట గుంటూరు చిరునామాకు వ్రాయవలెను.

1839 సం॥ నుండి
నాణ్యములో అద్వితీయమైనది!

ప్రపంచములో శ్రేష్ఠమైనది
షణ్ముగం నస్యం
ఇమ్యునిటేషన్లు నివారించుటకు
ప్రపంచపు బ్రేడు మార్కు పైదృష్టి నుంచుడు
జనరల్ షణ్ముగం నస్యం కంపెనీ
పోస్టు బాక్సు నంబరు 140. మద్రాసు.

మామూలురోజులు వచ్చినవి
వైట్ షాపువారి
అదనపు
సరుకుల
విడుదల అమ్మకములు
ఇప్పుడు జరుగుచున్నవి.
Kewalram's 9-13, రత్నకాంజారు, మద్రాసు

మంచి అవకాశము
ఆఫర్లు కోరబడుచున్నవి
45 గాలన్ల కెపాసిటీగల నిజమైన జర్మన్‌రకపు R/R పీపాలు (స్పెషల్ టైప్ ల్యూబ్రికేటింగు ఆయిల్ డ్రమ్ములు) కొచ్చిన్, మద్రాసు, బెజవాడలకు ఆఫర్లు కోరబడుచున్నవి.
COOCH BEHAR INDUSTRIES LTD:,
174, Harrison Road, Calcutta

ఆయుర్వేద వైద్యనిలయంవారి
"లుకోరియా క్యూర్"
స్త్రీలకు తరచు సంభవించు శ్వేతరక్త ప్రదరరోగములకు, బహిష్టు నొప్పులకు దివ్యౌషధమని పది సంవత్సరాల అనుభవముచే చెప్పగలుగుచున్నాము ఇంకను దీని సేవించుటవలన గర్భాశయవ్యాధులు నష్టమై, వంధ్యత్వము పోవును అనేకమంది వీర్ణరోగులకు వాడి గుణము కనుగొనబడిన ఆయుర్వేదౌషధము
90 మాత్రల డబ్బీ రు. 2-8-0. ప్యాకింగు పోస్టేజి అదనము
ఆయుర్వేద వైద్యనిలయం,
P O ఎలకుర్రు. - కృష్ణాజిల్లా
అన్ని ముఖ్య పట్టణములలో స్టాకిస్టులు కావలెను

గర్భినాల్
స్త్రీలసంబంధమైన వ్యాధులన్నిటికి
పటువైన ఈ టానిక్కు స్త్రీలకు కలుగు అన్నిరకముల గర్భాశయవ్యాధులకును, తదితరమగు కఠిన వ్యాధులకును రామబాణమువలె పనిచేయును.
మీ కెమిస్టు నడగండి.
విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA
GHARBINOL
AN IDEAL UTERINE TONIC
THE VIJAYA PMARMACY, TRICHUR

వాపాలకు ల్యాంపులు.
నమ్మకమైన నిర్మాణ సౌష్ఠవము గలవి.
బ్రిటిషురకము. చక్కని కాంతితో వెలిగే లాంతరు. గాలిలోను, తుపానులోను, వెలిగి, పిటికి తడిసినా ఆరిపోక, యింటా, బైటా ఉపయోగపడును.
RADHA KANTO DOSS & SONS LTD.,
211, Old China Bazar Street, Calcutta.

కుష్ఠు, బొల్లి
వగైరా పేరుపొందిన, పెగ పట్టాలా వ్యాధులకు గ్యారంటీ చికిత్స: శ్యామలగు ఉచితము జి. బి. రెడ్డి, ప్రొప్రయిటరు, జి. పెడిఅండ్ కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

ఇటువంటి సమయములలో!

రాత్రంతా నుగుడు ఫ్లాష్‌లైటు బాగ్గా వుంచుకొనండి దగ్గరలో వారి షాపుకు చీకట్లో పంచియుండు ప్రయాణముండి, ఇవి మీకు కొనాలు ఎవరెడీ బ్యాటరీలు, బల్బులు విశ్వాసంగా ఇచ్చే ప్రయోజనమైన నాలుగు మీకు అవసరమగును

బ్యాటరీ మీద బల్బు మీకు ఎవరెడీ పేరు గమనించండి అది నాణ్యతకు, నమ్మకానికు మీకు గ్యారంటీ

ఎవరెడీ సెల్సు. బల్బులు

అవి చాలకాలం మనును

NATIONAL CARBON COMPANY (INDIA) LTD.
CALCUTTA BOMBAY DELHI, MADRAS

Copyright N.C.C. (India) Ltd NAS 211-4

జ్యూపిటర్ జనరల్

ఇన్‌స్యూరెన్సుకంపెనీ లిమిటెడ్.

హెడ్డాఫీసు బ్యాంకుస్ట్రీట్, పోర్టు, బొంబాయి 1

27 సంవత్సరములు యుద్ధము, ఆర్థికమాంద్యము, దారుణములైన అంటురోగములు మొదలగు గట్టు సంవత్సరాలుండా జ్యూపిటర్ జనరల్ వేలకొలది కుటుంబాలకూ, వ్యాపారస్థులకూ, ఆస్థిగలవారికీ మన్నికై సమయోచితమైన సేవచేసియున్నది ఇన్‌స్యూరెన్సాఖలో అగ్రస్థానమునకు వానిని చేయుచూ క్రమక్రమముగా తలఎత్తుకొని నేటికి భారతదేశపు భీమాకంపెనీలలో సాటిలేని స్థానము నార్జించియున్నది

వర్క్ Dr Sir Rm అలగప్పచెట్టియార్, Kt, M A D Litt, LL D, Bar-at-law-

మొత్తము ఆస్తులు రూ 1½ కోట్లకు మించియున్నవి
చెల్లింపబడిన క్లెయిములు రూ 2½ కోట్లకు మించియున్నవి
జీవితం, అగ్ని, నౌకా, కార్మికుల పరిహారం, మోటార్, దేహాయాసం, వ్యాధి, ఆకాశయానం, చౌర్యం, పశువులు, లిఫ్ట్, వగైరా భీమా వ్యాపారము చేయును

మద్రాసు ఆఫీసు జ్యూపిటర్‌హౌస్, 167, బ్రాడ్వే.

మలేరియా, ఇన్‌ఫ్లూయంజా, తడితర జ్వరము లన్నిటికిని

బాట్లివాలా ఏగ్‌మిక్‌శ్చర్ మరియు మాత్రలు

వాడుడ ఐ ఎం ఎస్ డాక్టర్లచే శిక్షణ పొందబడినది కెమిస్టులవద్దను వరుసలుండుకొలమలోను దొరకును

సోల్ ఎజెంట్లు —

P M PATNI & Co. PRINCESS STREET BOMBAY 2 TEL. ADD LIGATURE

జర్మెక్సు

చర్మవ్యాధులకు శ్రేష్ఠమైన అయింటుమెంటు.

తామర యెగ్జిమా కురుపులు గజ్జి, పుండ్లు దెబ్బలు జర్మెక్సుతో శీఘ్రముగా నివారణయగును.

A LITTLE ORIENTAL BALM PRODUCT

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.

ప్రభుత్వ గుమాస్తాల జీతాల కొత్తస్కేళ్లు

మంత్రివర్గ ఉపసంఘంవారి సిఫార్సులు

చెన్నపురి, నవం 16: ప్రభుత్వోద్యోగుల జీతాలను పరిశీలించి, వారిస్థితిని బాగు చెయ్యటానికి నియమించబడిన మంత్రివర్గ ఉపసంఘంవారి నివేదిక అచ్చు అయి మంత్రులకు వర్కింగ్ కమిటీలలో వున్నదని తెలుస్తోంది. రూ 200 లలోపు జీతగాళ్ల విషయం జాగ్రత్తగా ఉపసంఘంవారు ఆలోచించారనీ, రూ 100 ల లోపు గుమాస్తాల విషయమై ఉదారంగా కొత్తస్కేళ్లు సూచించారని తెలుస్తోంది.

(1) లోయర్ గ్రేడ్ గుమాస్తాలకు ఇప్పుడు ఉన్నజీతం 30 నుంచి 55 దాకా కొత్తస్కేలును 45 నుంచి 80 దాకా.

(2) మద్రాసు నగరంలో 'బి' తరగతి ఆఫీసులకు స్థలాలలోని అప్పర్ డివిజను గుమాస్తాలకు ఇదివరకున్న స్కేలు 55-70 కొత్త స్కేలు 70 నుంచి 100 దాకా.

(3) మద్రాసులోని 'ఎ' క్లాస్ ఆఫీసుల గుమాస్తాల జీతాలు ఇప్పటిస్కేలు 55-100 కొత్తస్కేలు 75 నుంచి 115 దాకా.

(4) సెక్రటేరియట్ అప్పర్ డివిజను గుమాస్తాలకు ప్రస్తుతం ఇస్తున్నది 60 నుంచి 150 గాక కొత్తస్కేలు 75 నుంచి 150 దాకా సిఫార్సుచేశాము.

(5) బంట్రోతులకు ఇప్పటిస్కేలు 12 నుంచి 20 దాకా కొత్తస్కేలు 16 నుంచి 24 దాకా.

ఇప్పటి జీతాలబిల్లు దాదాపు 7½ కోట్లు ఉన్నది. ఇప్పుడు ఈ క్రింది ఉద్యోగులకు తలపెట్టిన హెచ్చుజీతాలద్వారా 1 కోటి 79 లక్షలు ఖర్చు అగునని అంచనా వేయుచున్నారు.

ఈ జీతాలు కాంగ్రెసుమంత్రివర్గం అధికారంలోకి వచ్చినప్పటినుంచీ ఇవ్వటానికి అనగా మేనుంచి ఇవ్వడానికిగూడా వీరు సిఫార్సుచేశారట తాత్కాలిక సహాయం క్రింద ప్రకటించిన మొత్తంగూడా ఇప్పటినుంచే ఇవ్వాలని అన్నారట. ఇదంతా 18 వ తేదీన జరగబోయే మంత్రివర్గంలో చర్చకు రాగలదని తెలుస్తోంది.

స్థానికసంస్థల ఎన్నికల వాయిదా

చెన్నరాష్ట్ర ప్రభుత్వం వారు స్థానికసంస్థల ఎన్నికలకు గడువులేకుండా వాయిదా వేయడం ఆంధ్రప్రజానీకంలో చాలా గడబిడ, ఆందోళనా కలిగించిందనీ, రాష్ట్ర కాంగ్రెస్ కార్యవర్గం ఈమధ్య సమావేశమైనప్పుడు 1947 జనవరిలోగా నైనా ఎన్నికలు పూర్తిచేయవలసిందని ప్రభుత్వాన్ని కోరిందనీ ఈమధ్య రాష్ట్రకాంగ్రెస్ సభ్యులు రెండు ప్రధాన కార్యదర్శి నాయకత్వాన ప్రధానినీ, స్థానికస్వపరిపాలన శాఖ మంత్రినీ, మరికొందరు మంత్రులనూ కలుసుకొని ప్రజలలో వ్యాపించిన అసంతృప్తి భావాన్ని తెలియచేసి, ప్రజాప్రభుత్వ హయాములో నామినేటెడ్ బోర్డులూ, స్పెషలు ఆఫీసర్ల పరిపాలనా కొనసాగడం అనుచితమని విన్నవించారనీ, ప్రధాని ఈ విషయమై జాగ్రత్తగా ఆలోచిస్తామన్నారనీ, కనుక కాంగ్రెస్ తరపున అభ్యర్థులుగా నిలవగోరినవారు ఆందోళన పడనవసరంలేదనీ, ప్రభుత్వం ఎన్నికల తేదీలు నిర్ణయించడంతోడనే రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించి ప్రకటిస్తుందనీ రాష్ట్ర కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఓబులరెడ్డిగారు ప్రకటించారు.

వానిరెడ్డి (కడప) అనువానియింట 350 గజాల మిల్లువస్త్రాలు దొరికినందున అవి ఎట్లా ఎందుకున్నాయో ఆతను చెప్పలేనందున పోలీసువారు అతన్ని అరెస్టుచేసిరి.

ట్రిప్లికేనులో వీధిలో కొట్లాటయందు మురుగప్పపిల్లె అనువాడు రోడుపైకిచచ్చి పడిపోయెను. ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసిరి.

మంగళవారం సాయంకాలం హైకోర్టు సముద్రతీరాన కెరటాలలో కొట్టుకొనుచున్న 40 సంll వానిని జనరలు ఆస్పత్రిలో చేర్చగా రాత్రి చనిపోయెను. ఆతడెవరయింది నిర్ణయింపబడలేదు.

"ఇండ్లు లేనివారికిల్లు"

మదరాసు, నవంబరు 13 : రాయలు ధియేటరుండిన స్థలంలో ఒక వదాన్యుడు యిచ్చిన రూ 20,000 లతో కట్టించిన వనితగృహం 18 వ తేదీన మంత్రి శ్రీమతి రుక్మిణమ్మగారు తెరుస్తారు. ఇందు 40 కుటుంబాలుండవచ్చును. చిన్న గదులు ప్రత్యేకంగా కట్టబడినవి.

న్యూఢిల్లీ, నవంబరు 12: చేనేత పారిశ్రామికుల కాంగ్రెసు నవంబరు 20 వ తేదీన మీరటులో జరపవలెననుకొన్నారు. కాని ఆదే తేదీన చేనేత పారిశ్రామికుల కాంగ్రెసును ఢిల్లీలో జరపడానికి నిశ్చయించినారు.

యువజనకాంగ్రెస్ వర్కర్ల కర్తవ్యాలు

రాష్ట్ర సంఘకార్యవర్గ సమావేశ తీర్మానాలు

ఆంధ్ర రాష్ట్ర యువజన కాంగ్రెసు వర్కింగుకమిటీవారు అలూరి సత్యనారాయణ రాజుగారి అధ్యక్షతను ఈమధ్య రాజోలులో సమావేశమై ఈ క్రింది తీర్మానములను చేసినారు

తాత్కాలిక కేంద్రప్రభుత్వము నానాటికి బలపడి స్వతంత్ర ప్రభుత్వంగా కనబడుటవలనూ, తన సామ్రాజ్యాధికారు సన్నగిలిపోవుట గ్రహించి జాతీయ వ్యతిరేక శక్తులను ప్రోత్సహిస్తూ తాత్కాలిక ప్రభుత్వాన్ని భగ్నపరచ జూచుచున్న బ్రిటిషుప్రభుత్వంతో కాంగ్రెసు తలపడవలసిన పరిస్థితు లేర్పడనున్నవి కనుక యిప్పటినుండి రాబోవు తుది స్వాతంత్ర్య మహా విప్లవానికి దేశాన్ని సంసిద్ధపరచవలసినదని కాంగ్రెసు నాయకత్వాన్ని కోరుతూనూ, అట్టి ఆఖరు స్వాతంత్ర్య పోరాటములో పాల్గొనటానికి యిప్పటినుండి సంసిద్ధావస్థతో సిద్ధపడవలసినదని ఆంధ్ర యువలోకాన్ని హెచ్చరిస్తూనూ తీర్మానించడమైనది.

ఆంధ్రదేశములోని హైస్కూళ్లు కాలేజీలలోని విద్యార్థులు, తమ న్యాయసమ్మతమైన కోర్కెల నిమిత్తం చేస్తున్న త్యాగాలను అభినందిస్తూ, డిటెన్షను విధానాన్ని వెంటనే రద్దుచేస్తూ వారి కోర్కెలను వెంటనే తీర్చగలందుకు విద్యాశాఖాధికారులను కోరుచూ తీర్మానించడమైనది.

వ్యవసాయకూలీలు తమ ఆర్థిక సాంఘిక హక్కుల సాధించుటకు చేయు కృషికి రాష్ట్రంలోని యువజన కాంగ్రెస్ సభ్యులు సంఘాలూ పూర్తిగా తోడ్పడాలనీ, ఈ క్రింది కార్యక్రమం అవలంబించాలని తీర్మానించడమైనది. (1) వారి సామాన్యజీవిత పోషణకైనా చరిపోయే కూలీని వారు సాధించుటానికి మనం తోడ్పడాలి.

(2) అస్పృశ్యతను పూర్తిగా తొలగించుటానికి కృషిచేయాలి.

(3) వారిలో విద్యాప్రచారం చేయుటానికిగాను రాత్రి పాఠశాలలు ఏర్పరచి ప్రబోధం చేయాలి.

ఆంధ్రరాష్ట్ర యువజన కాంగ్రెసు యాదమాత్మక రాజకీయ శిక్షణా శిబిరాన్ని రాబోవు జనవరిలో ఏర్పాటు చేయడానికి, కనీసం రెండు వందలమంది కయినా శిక్షణ నివ్వడానికి తీర్మానించడమైనది. రాబోవు జనవరి 26 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం అత్యంత వైభవంగానూ, ప్రతిగ్రామాన, పట్టణాలలోనూ, జరిపేందుకు ఇప్పటినుండి ఏర్పాట్లు చురుకుగా జరపాలని యువజన కాంగ్రెసు సంఘాలను హెచ్చరించడమైనది.

రాష్ట్రీయసేవాదళ ప్రారంభోత్సవం

బందరు, నవంబరు 9: బందరు పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యమున ఏర్పడిన రాష్ట్రీయ సేవాదళానికి మున్న సాయంకాలము శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రారంభోత్సవము జరిపారు. అనేకమంది విద్యార్థులు కాంగ్రెసు అభిమానులు హాజరైనారు. శ్రీ కాళేశ్వరరావుగారు సేవాదళం ఆవశ్యకతను గురించి విపులీకరించి కాంగ్రెసు సభ్యులందరూ యిందులో చేరవలెనని హెచ్చరించినారు.

మీరట్ కాంగ్రెస్‌కు స్పెషల్‌ట్రెయిన్ వెళ్ళదు

తెనిదవాడ, నవంబరు 13 : మీరట్ కాంగ్రెస్‌కు ప్రేక్షకులకు ప్రవేశంలేదని నిశ్చయించడంవల్ల స్పెషల్ ట్రెయిన్ ఏర్పాటును నిలిపివేసినట్లు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటిస్తున్నారు. ప్రేక్షకులు ఎవరూ వెళ్ళి ఆశాభంగం పొందవద్దనీ, ప్రతినిధులు తమ ప్రయాణపు టేర్పాట్లు తామే చేసుకోవాలనీకూడా మనవిచేస్తున్నారు.

బొంబాయి, నవంబరు 12: కాంగ్రెసు సోషలిస్టుపార్టీవారి కార్యవర్గము (సోషలిస్టు ఎగ్జిక్యూటివ్) వారు ఢిల్లీనగరములో నవంబరు 18-19 తేదీలలో సమావేశము అవుతారు. లేబరు ఉపసంఘమువారు నవంబరు 17 వ తేదీన సమావేశము అవుతారు. కిసాన్ ఉపసంఘమువారున్నూ విద్యార్థి ఉపసంఘమువారున్నూ నవంబరు 19 వ తేదీన సమావేశము అవుతారు.

తాపలెను

చెఱకు సీజనులో ది కె. సి. పి. లిమిటెడ్ కంపెనీలో పేయింగు, లెంట్రీ, అక్కౌంట్సు డిపార్టుమెంటులలో గుమాస్తాలుగా పనిచేయుటకు పూర్వానుభవము గలవారు దరఖాస్తులను 20-11-46 తేదీలోగా యీ దినపత్రికా నామకు పంపుకొనవచ్చును. చెఱకు సీజను సుమారు 7-12-46 నుండి 15-4-47 వరకు నుండును. S. S. L. C. గాని అంతకుపైన చదువుకొన్నవారికు ముందుగా ప్రాధాన్యమియ్యబడును.

Secretary, The K. C. P. Ltd, Vuyyur, Kistna Dist.

రాజ్యాంగ పరిషత్తు డిసెంబరు 9 నే సమావేశమౌతుంది

మద్రాస్, నవంబరు 14: రాజ్యాంగ పరిషత్తు సమావేశం డిసెంబరు 9 వ తేదీన ప్రారంభమై దాదాపు 24 వ తేదీవరకూ జరుగుతుందని, మద్రాసు అసెంబ్లీస్పీకరు జె. శివషణ్ముగంపిళ్లైగారికి సర్ బి. ఎన్. రావుగారిద్వారా వర్తమానం వచ్చింది. ఆ కారణంగా మద్రాసు అసెంబ్లీ డిసెంబరు సమావేశం 16 వ తేదీన ప్రారంభమై వారం రోజులు జరుగుతుంది. ఆ తరువాత తిరిగి జనవరిలో సమావేశమౌతుంది. జనవరి సమావేశం ప్రారంభమైనరోజున ప్రకాశం పంతులుగారు రాష్ట్రవిధానం గురించి ఒక ప్రకటనచేస్తారు. ఆ ప్రకటన మీద చర్చజరుగుతుంది.

షోర్బరు సమ్మె వ్యాప్తి

మద్రాసు షోర్బరు కార్మికుల సమ్మె 14 వ తేదీన పోస్టుట్రస్టు కార్మికులకు కూడా వ్యాపించింది.

షోర్బరులో 6, బయట రెండూ ఆహారధాన్యాల ఓడలు ఉన్నవనీ, అందులో ఒకటి రెండు ఓడలను కడలూరుకు పంపి దిగుమతి చేయించ అధికారులు ప్రయత్నిస్తున్నారనీ తెలుస్తోంది.

ప్రకటన

చిత్తూరు తాలూకా కొత్తకోట

మజరా మోటుగాంపల్లెలో యుండు తక్కిలపాటి, గోవిందునాయుని భార్య లక్ష్మమ్మ తెలియచేయడమేమనగా

నాభర్త గోవిందునాయుడు సుమారు 5, 6, సం॥లుగా మతిచెడి తిరుగుచున్నాడు. నాకు మైనర్లు కుమార్లు ఇద్దరున్నారు. సదరు మైనర్లు నా మరది, రంగయ్యనాయుని సంరక్షణలో యున్నారు. సదరు రంగయ్యనాయుడు సదరు మైనర్లుకును, కుటుంబమునకున్న మాసేజరుగానుండి సుమారు 500 రూపాయిలు బాకీచేసి యున్నాడు. నా భర్తకు స్వార్జితసొత్తు లేదు. సదరు మైనర్లకు బాధ్యపడిన పితరార్జితభూములను నాభర్తద్వారా పరాధీనము చేయించుకోకలెనని, కొందరు ప్రయత్నపడుతున్నట్లు తెలిసినది. అట్లు మైనర్లకు బాధ్యపడిన పితరార్జిత భూములను నాభర్తవద్ద నేలాటి పరాధీనము చేసుకొనిన చెల్లనేరదు.

ఇట్లు,
గోవిందునాయునిభార్య,
తక్కిలపాటి లక్ష్మమ్మ

కొత్తకోటగ్రామం
పూతకవట్టుపోస్టు
12-11-46.

తలపైని చర్మవాదులు? ఉన్నట్లూ తలపవద్దు!

సరస్సుంచి నిగనిగలాడు కేశబంధము నుండి యొక పాయను కనుబొమల మీదుగా చీదీసూ "తలచర్మపు జబ్బులా? అంటే అదెలా ఉంటాయ్ ఇంతవరకు నేను తలచర్మపు జబ్బన్నది యెలుగనే యెలుగను. జబాకుసుమము వల్ల నాకాబాధ తప్పింది కాబోలు. ఔను, నేను నా చిన్నప్పటి నుండియు మా అమ్మ చెప్పినట్లుగానే, దానిని వాడుచున్నాను." అని అంటుంది.

జబాకుసుమ్

☆ గుణవంతమైనది

సి. కె. సెన్ అండ్ కంపెనీ లిమిటెడ్, జబాకుసుమ్ హౌస్, కలకత్తా

TG.J.7/S46.



ప్రపంచఖ్యాతి గాంచిన కార్లు ఇండియాలో అమర్చబడుచున్నవి.

మితవ్యయములో, వాక్సుహాల్ కొత్త, 10, 12 మరియు 14 మాడల్సు ఇంతవరకు తయారైన కార్లలో శ్రేష్ఠతమము చెవ్రలెట్. "సిల్వర్‌స్ట్రీక్సులో" మనోజ్ఞమైనది పాంటియాక్. ఓల్డ్సుమొబైలు ప్రత్యేక ప్రకటనకై వేచియుండుడు. "ఫైర్‌బాల్"తో వాల్వు-ఇన్-హెడ్, 8 ఇంజనుల పవర్, కలిగిన క్రొత్త బ్యూక్‌ను చూడుడు. వివరములకు, మీ జనరల్ మోటార్సు డీలరును కలుసుకొనుడు.

బొంబాయి, మద్రాసు, కలకత్తా, కరాచీలలో, చిల్లరధరలు.

(అమ్మకపు పన్ను లేదా ఇతర పన్నులు మినహా).

వాక్సుహాల్ "10" మరియు, "12" రూ. 6,920. వాక్సుహాల్ "14" రూ. 8,215.
చెవ్రలెట్ రూ. 8,550. పాంటియాక్ రూ. 10,080. ఓల్డ్సుమొబైల్ రూ. 10,660.
బ్యూక్ 51 సెడాన్ రూ. 12,490 బ్యూక్ 71 సెడాన్ రూ. 14,510.

ఈనాడు ఇండియాలో కనబడే కొత్త చెవ్రలెట్ "ఫ్లీట్ మాస్టర్" బొమ్మ క్రిందయివ్వబడిన.



GENERAL MOTORS INDIA LIMITED

జనరల్ మోటార్సు యిండియా లిమిటెడ్.